# వికసిత భారత్

# తమ ధృడసంకల్పం



-ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం

-రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం

-రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం

-తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు

-కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు

-ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం

-రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం

2వ పేజీలో...

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04:** తెలంగాణలో సామాజిక,ఆర్థిక కులగణన సర్వేకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసింది. రేవంత్ తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. కులగణనపై తీర్మానం సందర్బంగా అసెంబ్లీలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ధీటుగా కౌంటర్ ఇచ్చాయి. సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ మాజీ మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. కులగణన లెక్కలో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని కేటీఆర్ అన్నారు. 2014లో సమగ్ర సర్వే వివరాలు వెబ్ సైట్లో పెట్టామని చెప్పారు.



2వ పేజీలో...

# కులగణన

## దేశవ్యాప్తంగా సర్వే చేయాలని కోరుతూ తీర్మానం

# సర్వేకు అసెంబ్లీ ఆమోదం



2వ పేజీలో...

## మోదీకి ట్రంప్ ఆహ్వానం

# అమెరికా వెళ్లనున్న మోదీ

**ఢిల్లీ, :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేర కు ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారం వైట్‌హౌస్‌ను సందర్శించబోతున్నారని వైట్ హౌస్ అధికారిని ఉటంకిస్తూ రాయిటర్స్ నివేదించింది. జన వరి 27న ఇరువురు నాయ కుల మధ్య ఇటీవల ఫోన్ కాల్ జరిగిన కొద్ది రోజుల తర్వాత ఈ ఆహ్వానం వచ్చిం ది, ఇక్కడ ఇరువురు నాయకు లు-భారత్ వ్యూహాత్మక భాగ స్వామ్యం, ఇండో-పసిఫిక్ క్వాడ్ భాగస్వామ్యాన్ని ముం దుకు తీసుకెళ్లేందుకు తమ నిబద్ధతను నొక్కిచెప్పారు. జనవరి 27న కాల్ సందర్భం గా, ట్రంప్ ఇమ్మిగ్రేషన్ గురించి మాట్లాడారు. అమెరికా-నిర్మిత భద్రతా పరికరాలను, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను భారతదేశం కొనుగోలు చేయడం వంటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఇద్దరు నాయకులు సహకారాన్ని విస్తరించడం, లోతుగా చేసుకోవడం గురించి చర్చించారు.



# అమెరికాపై ఒత్తిడి తేవాలి

## డబ్ల్యూహెచ్ఓ నుండి వైదొలగడంపై చీఫ్ విజ్ఞప్తి

**జెనీవా, :** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నుండి వైదొలగాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా అమెరికాపై ఒత్తిడి తీసుకురావాలని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ డాక్టర్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ ప్రపంచ నేతలను కోరారు. గత వారం ప్రపంచ దేశాల దౌత్యవేత్తలతో జరిపిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డబ్ల్యూహెచ్ఓకు అతిపెద్ద మొత్తంలో నిధులు అందించే అమెరికా బయటకు వెళ్ళిపోవడం వల్ల తలెత్తే పరిస్థితులను ఎలా సద్దుబాటు చేస్తారో వివరించాలంటూ పలు దేశాలు గత బుధవారం నాటి కీలక బడ్జెట్ సమావేశంలో డబ్ల్యూహెచ్ఓను కోరాయి. ప్రస్తుతం పరిస్థితి ఆందోళనకరంగా వుంది. సాధ్యమైనంత త్వరలో మనం ఆ పరిస్థితులను నివారించాలని జర్మనీ దౌత్యవేత్త బిజోర్న్ కమెల్ హెచ్చరించారు.



2వ పేజీలో...

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

## పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
## హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ పోరాటం

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04:** బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

-స్వేతవాహనసేవల్లో అనుగ్రహించిన శ్రీవారు

-శ్రీవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు



# తిరుమలలో వైభవంగా రథసప్తమి

3వ పేజీలో...

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

2వ పేజీలో...

# ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం

*వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి*

*కమిషన్ నివేదిక మేరకు రిజర్వేషన్ల అమలు*

*తనజీవితంలో చరిత్రలో నిలిచిపోయే రోజు*

*అసెంబ్లీలో ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి*



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది.

2వ పేజీలో...

-సుప్రీంకోర్టు ఆదేశాలతో నోటీసులు



# 10 మంది ఎమ్మెల్యేలకు షాక్

2వ పేజీలో...

సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో



మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు. అలాగే ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజీవ్రాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజీవ్రాల్ విలాసవంతమైన శీష్ మహల్ పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు. ప్రధాని ప్రసంగిస్తున్నంత సేపు అధికారపక్షం సభ్యులు చప్పట్లతో అభినందించారు.

10 శాతం కలిపితే ఆనాటి మొత్తం బీసీలు 61 శాతం. 5 శాతం బీసీలను తగ్గించారు. మీ ప్రభుత్వం మీద నమ్మకం లేదు. ప్రత్యేకమైన బిల్లు తీసుకొస్తారని మేము ఆశించాం. కుటుంబ సర్వేచేసినప్పుడు రేవంత్ పాల్గొన్నారా?. 56 శాత ఉన్న బీసీలకు సబ్ ప్లాన్ తెస్తారని ఆశించాం అని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వేను లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ కోసం చేశారని ఫైర్ అయ్యారు. ఆనాడు సర్వేను ఊరు పేరు తెలియన వాళ్లతో చేయించారు. సర్వే రిపోర్ట్ పై ఎందుకు ఆనాడు కేబినెట్ లో చర్చించలేదు.. అసెంబ్లీలో పెట్టలేదు. అర్థం పర్థం లేని మాటలతో ప్రయోజనం లేదు. కులగణన సర్వేలో పాల్గొనలేని కేటీఆర్ కు మాట్లాడే హక్కు లేదు. వాళ్లకు మైక్ ఇవ్వొద్దు..సభలో మాట్లాడే అర్హత లేదు. వీళ్లు చూపిస్తున్న



రిపోర్ట్ ప్రభుత్వ వెబ్ సైట్ లో లేదు. ఆనాడు సర్వే చేసిన ఎనామ్యలేటర్లు ఎవరు?. ఒక్కరోజులోనే రాష్ట్ర మొత్తాన్ని లెక్కించారా?. సమగ్ర సర్వేను వాళ్ల రాజకీయం కోసం వాడుకుంటున్నారు. లేని పోని విమర్శలతో ఉపయోగం లేదని రేవంత్ రెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చారు.

# 10 మంది ఎమ్మెల్యేలకు షాక్

**మొదటిపేజీ తరువాయి...**



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు



**మొదటిపేజీ తరువాయి...**

ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పీడబ్ల్యూడీ వర్గం నుంచి 79,430 మంది ఓటర్లు ఉన్నారు. ఇక 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 830 గా ఉంది. 85 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 1.09 లక్షల మంది ఉన్నారు. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1,261 గా ఉంది. ఈ ఎన్నికల్లో మరోమారు అధికారం దక్కించుకుని హ్యాట్రిక్ కొట్టాలని ఆప్ భావిస్తోంది. బిజెపి దీటుగా ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ కూడా ఒంటరి పోరాటం చేస్తోంది. తృణమూల్, సమాజ్‌వాది పార్టీలు
ఆప్‌కు మద్దతుగా నిలిచాయి.



# ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి...**

కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్-1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమిలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుండి పోతుందని సిఎం రేవంత్ అన్నారు. ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగా చూశాయి తప్ప.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నా అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతోంది. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు. అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉంది. ఎంత చదువుకున్నా.. ఎంత ఎదిగినా.. ఎక్కడో ఒకచోట వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుంది. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయులకు కూడా వివక్ష తప్పలేదు. సామాజిక న్యాయం ఎక్కువగా కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. 50 ఏళ్ల క్రితమే దళితనేత దామోదరం సంజీవయ్యను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంను చేసింది కాంగ్రెస్ పార్టీ. జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య వంటి వారికి ఉన్నత పదవులు ఇచ్చింది. సామాజిక ఫలాలు అందరికీ అందాలనేది కాంగ్రెస్ పార్టీ తపన. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాజకీయ కారణాలతో తీసుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి తీసుకున్న నిర్ణయం ఇది. ప్రభుత్వానికి సంబంధం లేకుడా కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పిందని పేర్కొన్నారు. 30 ఏండ్ల ఉద్యమానికి ఈ రోజు పరిష్కారం దొరికిందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ పై అసెంబ్లీలో తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. సామాజిక న్యాయం అంబేద్కర్ కల అని చెప్పారు. ఇది మా ఏండ్ల నాటి కల అని అన్నారు. దేశంలో ఎస్సీలను ఏనాడు మనుషులుగా చూడలేదన్నారు. ఓ దళితున్ని పార్టీ అధ్యక్షుడిగా చేసింది కాంగ్రెస్ పార్టీనే అని కొనియాడారు.

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం



**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, శాసనసభ ప్రతినిధి, ఫిబ్రవరి 04: తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమమైంది. ఈ ఫలితాల విడుదలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లోనే గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలకానున్నాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల అత్యున్న ధర్మాసనం విచారణ జరిపి అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసింది. దీంతో గ్రూప్ 1 ఫలితాల విడుదలకు అన్ని అడ్డంకులు తొలగినట్లైంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ 2025 నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల తర్వాత మార్చి 10 నుంచి దరఖాస్తులు స్వీకరన చేపడతారు. టీజీ ఐసెట్ సెట్ కమిటీ సమావేశాన్ని సోమవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించగా.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐసెట్‌కు మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఐసెట్ పరీక్షలు జూన్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల చేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మార్చి 17నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. సోమవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో నిర్వహించిన సెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ అరుణకుమారి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బీ రవీంద్రారెడ్డి పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.

# మోదీకి ట్రంప్ ఆహ్వానం

**మొదటిపేజీ తరువాయి...**



వారు ఇండో-పసిఫిక్, మధ్యప్రాచ్యం, ఐరోపాలో భద్రతతో సహా అనేక ప్రాంతీయ సమస్యలపై కూడా చర్చించారు. అమెరికా నిర్మిత భద్రతా పరికరాల సేకరణను భారతదేశం పెంచడం, సరసమైన ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల వైపు వెళ్లడం వంటి ప్రాముఖ్యతను రాష్ట్రపతి నొక్కిచెప్పారు. ఈ ఏడాది చివర్లో భారతదేశం తొలిసారిగా క్వాడ్ లీడర్‌లకు ఆతిథ్యమివ్వడంతో పాటు, ప్రధాని మోదీ వైట్‌హౌస్ పర్యటన, ఇండో-పసిఫిక్ క్వాడ్ భాగస్వామ్యం గురించి కూడా నాయకులు చర్చించారు. అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరియు ఇండో-పసిఫిక్ క్వాడ్ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఇరువురు నేతలు తమ నిబద్ధతను నొక్కి చెప్పారు.

# అమెరికాపై ఒత్తిడి తేవాలి

**మొదటిపేజీ తరువాయి...**

2024-25 సంవత్సరానికి డబ్ల్యుహెచ్‌ఓకు అమెరికానే అతిపెద్ద విరాళాలు అందించే దేశంగా వుంది. 690కోట్ల డాలర్ల డబ్ల్యుహెచ్ఓ బడ్జెట్‌లో 98.8 బిలియన్లు అంటే దాదాపు 14శాతం అమెరికానే అందిస్తోంది. తాజాగా అమెరికా నిర్ణయం వల్ల డబ్ల్యుహెచ్ఓ ఆరోగ్య అత్యవసర కార్యక్రమాలు ప్రమాదంలో పడనున్నాయి. ఆనాటి బడ్జెట్ సమావేశంలో డబ్ల్యుహెచ్ఓ ఆరోగ్య అత్యవసర కార్యక్రమాలను పరిశీలించినట్లైతే అమెరికా నగదుపైనే భారీగా ఆధారపడినట్లు తెలుస్తోంది. డబ్ల్యుహెచ్ఓ యూరప్ కార్యాలయంలోని కార్యకలాపా ల్లో 80శాతానికి పైగా కార్యకలాపాలు అమెరికా విరాళాలపైనే ఆధారపడ్డాయి. దాదాపు 40శాతం అత్యవసర కార్యకలాపాలకు అమెరికా నిధులే అందుతాయి. తాజా చర్యల వల్ల మధ్య ప్రాచ్యం, ఉక్రెయిన్, సూడాన్‌ల్లో అత్యవసర ప్రతిస్పందనా చర్యలు ప్రమాదంలో పడతాయని ఆ బడ్జెట్ డాక్యుమెంట్ హెచ్చరించింది. యూరప్‌లో డబ్ల్యుహెచ్ఓ చేపట్టే క్షయవ్యాధి నివారణా కార్యకలాపాల్లో 95శాతం అమెరికా నిధులతోనే జరుగుతాయి.

చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజీవ్రాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజీవ్రాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా..అంటే బిజెపి మాటల్లో శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను బాగా దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇప్పుడు ఢిల్లీలో మాత్రం ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడు తోంది. ఆయన మంత్రులు అంతా అవినీతిలో పట్టుబడ్డారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా..అవినీతి లేనిదే ఇవి నిలవవు. లిక్కర్ కేసులో బిఆర్ఎస్ అధినేత కవిత దూరిందం టేనే అవినీతి ఉందని స్పష్టం అయ్యింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలు మొదలు పెట్టారు. అందుకే పదేళ్లుగా ఢిల్లీ పీఠం పట్టుకుని గట్టిగా అతుక్కు పోయిన కేజ్రీవాల్‌కు ఈ ఎన్నికలు అంతు సులువు కాదు. ఆయన పక్కన ఉన్న ఎమ్మెల్యేలు అంతా పార్టీని వీడుతున్నారు. కేజ్రీవాల్నిజస్వరూప తెలిసిన వారు బయట పడుతున్నారు. అందుకే ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే అవినీతి అన్న వ్యవహారం నుంచి కేజ్రీవాల్ వైదొలిగారు. బిజెపిని ఢీకొంటాడన్న భ్రమలు తొలగిపోయాయి. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజకయింగా బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్నారు. ఆ తరవాత అంతటి తెగువుతొ అరవింద్ కేజీవ్రాల్ రాజకీయంగా బిజెపికి ఎదురొడ్డి నిలిచాలిచారు.. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిందటే అది కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న విశ్వాసంగా చూడాలి. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజీవ్రాల్, ఆ దిశగా రాజకీయాలు నడిపారు. అదే కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజీవ్రాల్ వైపే మొగ్గు చూపారు. ఈ క్రమంలో పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించవచ్చని కేజ్రీవాల్‌కు అర్థం అయిపోయింది. అందుకే అవినీతి వ్యతిరేక ఉద్యమకాడిని వదిలేశారు. తానే అవినీతికి కేంద్రంగా మారారు. తన పార్టీవారు, మంత్రులు పలువురు ఇందులో కూరుకుపోయారు. చివరకు లిక్కర్ కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్లి వచ్చారు. ఈ క్రమంలో 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృత మవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢిల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజీవ్రాల్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు తగిన కారణాలు కానరావడం లేదు. ఎందుకంటే అవినీతి వ్యవహారంతో కేజ్రీవాల్ ప్రతిభ మసకబారింది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తన ప్రతిష్ఠ దిగజారిపోయేలా చేసుకుంది. ఏ అవినీతి పునాదిగా ఆయన పార్టీ అవతరించిందో ఆ అవినీతే కాలనాగులా ఆయననే చుట్టుముట్టుకుంది. తనకంటూ విలాసవంతమైన భవంతిని నిర్మించుకోవడమే కాదు, ప్రభుత్వ పథకాల్లో కూడా వాటా కొట్టేయడం గురించి విజిలెన్స్ నివేదికల్లో బయటపడింది. మొహల్లా క్లినిక్‌లలో నకిలీ పేషంట్లను సృష్టించారని, జరగని వైద్య పరీక్షలను జరిగినట్లు చూపించారని, నాణ్యత లేని మందులు సరఫరా చేశారని ఈ నివేదికలు వెల్లడించాయి. ఒకప్పుడు ఎలాంటి మచ్చాలేని ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి పాఠాలు వంటబట్టించుకుంది. అణగారిన వర్గాల నుంచి అవతరించిన పార్టీలకు కూడా అవినీతి చెదలు పట్టడం రాజకీయంగా దురదృష్టం. తెలంగాణ సాధనలో కెసిఆర్ ఎంతగానో పోరాడినా అవినీతి ఇప్పుడు ఆయన పార్టీని కూడా మింగేసింది. జగన్ అవినీతి రాజకీయాలు కూడా ఎపిలో వైసిపిని ముంచాయి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఆశ్చర్యానికి గురిచేయదనే చెప్పాలి.



సందర్భంగా శ్రీనివాసుడు సప్తవాహనాల్లో భక్తులను అనుగ్రహించారు. సూర్యజయంతి సందర్భంగా సూర్యప్రభ వాహనంతో మొదలై చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై ఒకేరోజు స్వామివారు అనుగ్రహించారు. అందుకే ఈ ఉత్సవాన్ని అర్ధ బ్రహ్మోత్సవం, మినీ బ్రహ్మోత్సవం, ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తుంటారు. సూర్యోదయం నుంచి చంద్రోదయం వరకు ఏడు వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు. అత్యంత ప్రధానమైన రథసప్తమి వాహనసేవ సూర్యప్రభవాహనం. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరింపచేశాడు. ఈ వాహన సేవను తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యప్రభ వాహనంలో ఉండే స్వామిని దర్శించుకుంటే సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు సిద్ధిస్తాయి. సూర్యప్రభ వాహనం తర్వాత ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్న శేషవాహనంపై శ్రీవారి చిద్విలాసాన్ని చూసి తరించారు భక్తులు. చిన్న శేషుడిని నాగలోకానికి రాజుగా భావిస్తారు. వైష్ణవ సంప్రదాయం అనుసరించి భగవంతుడు శేషి..ఈ ప్రపంచం శేషభూతం అని అర్థం. చిన్నశేష వాహనంపై శ్రీవారిని దర్శించుకుంటే కుటుంబ శ్రేయస్సు ఉంటుందని భక్తుల విశ్వాసం రథ సప్తమి ఉత్సవాల్లో భాగంగా సూర్యప్రభ, చిన్న శేష వాహనం తర్వాత గరుడ వాహనంపై దర్శన మిచ్చారు మలయప్ప స్వామివారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు గరుడవాహనంపై శ్రీవారిని దర్శించుకున్నారు భక్తులు. జ్ఞానవైరాగ్యానికి రూపం అయిన రెక్కలతో విహరించే గరుడుడిపై కొలువైన మలయప్పస్వామిని దర్శించుకుంటే సకలపాపాలు తొలగిపోతాయని



భక్తుల విశ్వాసం రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా నాలుగో వాహనసేవ హనుమంత వాహనం. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకూ మలయప్పస్వామి హనుమంతవాహనంపై మాడవీధుల్లో విహరించారు. భక్తులలో అగ్రగణ్యుడు అయిన ఆంజనేయుడు చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధి. హనుమంతవాహనంపై విహరించే మలయప్పస్వామి దర్శనం సకల భయాలను రూపుమాపి, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది.పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. రథసప్తమి సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం 2 నుండి 3 గంటల మధ్య చక్రస్నానం వైభవంగా జరిగింది.శ్రీ వరాహస్వామివారి ఆలయం వద్ద గల స్వామిపుష్కరిణిలో చక్రత్తాళ్వార్లకు పాలు, పెరుగు, నెయ్యి, తెనె, చందనంతో అర్చకులు అభిషేకం నిర్వహించారు.ఈ వాహన సేవల్లో ఇక్ష జె శ్యామల రావు, అదనపు ఇక్ష సిహెచ్ వెంకయ్య చౌదరి, ఏఇక్ష శ్రీ వి వీరబ్రహ్మం, పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, నన్నపనేని సదాశివరావు, జి.భానుప్రకాష్ రెడ్డి, ఇంఛార్జి అఃూక్ష మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే పెట్టి చేతులు దులుపుకుంటే ఎలా?

## సభలో ప్రభుత్వాన్ని నిలదీసిన కూనంనేని



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: కులగణనపై అసెంబ్లీలో చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దని సీపీఎం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కులగణనపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. కులగణన సర్వేపై అనేక అభ్యంతరాలు ఉన్నాయన్నారు. సర్వేను సభలో పెట్టారు..దీని ఉద్దేశమేంటో చెప్పాలన్నారు. 3 లక్షల కుటుంబాలు సర్వేలు పాల్గొనలేదని చెప్పారు. ఒక పనిచేస్తే విమర్శలు సాధారణమని అన్నారు. సమాచారం దాస్తే ఎవరికేం ఉపయోగమో తనకు తెలియదన్నారు. ప్రభుత్వంపై విమర్శల కంటే సూచనలు ఇస్తే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. కులగణన జాబితాను గ్రామాల్లో పెట్టి మిగిలిన వారి పేర్లు నమోదు చేయాలి. రీ సర్వే చేయాలంటే ఎప్పటికీ అవ్వదు. 2014 సర్వేను ఈ సర్వేతో పోల్చకూడదన్నారు. ఒక్కరోజులో హడావిడిగా చేసిన సర్వేకు ఈ సర్వేకు చాలా తేడా ఉంటది. సర్వేను సభలో పెట్టారు దీని ఉద్దేశం ఏంటి.?. బీసీ రిజర్వేషన్లు పెంచుతారా లేదా..పెంచితే ఎంత. లేకపోతే ఈ సర్వే కాగితాలకే పరిమితమవుతుంది. 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దని సుప్రీం చెప్పింది. జడ్జిమెంట్ కు లోబడే ప్రభుత్వం పనిచేస్తుందా?. కామారెడ్డి లో 44 శాతం పెంచుతామని హామీ ఇచ్చారు. ఎంత పెంచినా ప్రాక్టికల్ గా ఉండాలి. ఇక్కడ చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దు. బీసీ, ఎస్సీలకు ఉన్న మేధస్సు, పనితనం ఎవరికీ లేదు. నైపుణ్యం ఎక్కువున్న వాళ్లలో బీసీలే ఎక్కువ. నేర్పరితనం ఉన్నవాళ్లను కులంపేరుతో బంధించారు. గ్రామంలో ఒకరికి ఉద్యోగం వస్తే వందల మందిని ప్రభావితం చేస్తాడు. తెలుగు రాష్ట్రాల్లో కులగణన ప్రయత్నం ఎప్పుడు జరగలేదు అని కూనంనేని అన్నారు.

# జానారెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: బీసీలని రాజకీయంగా, సామాజికంగా ఆగదొక్కటానికే బీసీల జనాభాను తక్కువగా చేసి చెబుతున్నారని, దానికి అంతర్గతంగా జానారెడ్డి కుట్రలు పన్నుతున్నారని ఆరోపిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో జానారెడ్డి దిష్టిబొమ్మను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేతో పోల్చితే 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో 21 లక్షల మంది బీసీ జనాభాను తగ్గించడం కాకుండా 16 లక్షల మంది ఓసి జనాభా పెరిగినట్లుగా కుట్ర పూరితంగా తప్పుడు లెక్కలు చూపారని, ఈ కుట్రలో జానారెడ్డి హస్తం ఉందని బీసీ జేఏసీ నాయకులు ఆరోపించారు. తక్షణమే తప్పుల తడకగా ఉన్న ఈ సర్వేను రద్దుచేసి మళ్లీ పూర్తి స్థాయి లో సర్వే ను నిర్వహించాలని తద్వారా బీసీలకు న్యాయంగా దక్కాల్సిన వాటా రాజకీయంగా సామాజికంగా దక్కేవరకు బీసీ జేఏసీ పోరాడుతుందని నాయకులు అన్నారు ఈకార్యక్రమంలో కుంభం నాగరాజు, చాంద్ పాషా,వల్లాల సైదులు యాదవ్, మీర్ అక్బర్, ఆవుల అంజయ్య, సూపర్ సైదులు, చింతకాయల జానయ్య, బడుగుల నాగార్జున, అవుదొడ్డి శ్రీకాంత్,గుంటూరు విజయ్, ఉప్పునూతల కోటేష్, అన్వేష్, సేవ్య నాయక్, సుమన్, బీసీ సంఘాల నాయకులు మహిళలు, బీసీలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచానికి సవాల్‌గ క్యాన్సర్ మరణాలు

## వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాప్తి పెను సవాల్ గా మారిందని ఎపి వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఇప్పటి వరకు 17.5 శాతం కాన్సర్ కారణంగా మరణిస్తున్నారని తెలిపారు. 9 శాతం మరణాలు క్యాన్సర్ వాళ్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నాయి. ప్రజలకు సరైన అవగాహన లోపం, సరైనా టైంలో చికిత్స లేకపోవడంతో మరణాలు కొనసాగుతున్నాయి.. క్యాన్సర్ రోగానికి చికిత్స పొందితే నయం అవుతాయి.. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ బాధితులను అదుకోవడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్యాన్సర్ బాధితులను గుర్తించే పక్రియ చేస్తున్నామని మంత్రి సత్య కుమార్ అన్నారు. సినీ నటులు కాన్సర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాం.. ప్రజలు కూడా క్యాన్సర్ పరీక్షలను భయపడకుండా చేయించుకోవాలి.. అప్పుడు, ఈ క్యాన్సర్ అనే భూతాన్ని మన రాష్ట్రం నుంచి తరమి కొడతామని తెలిపారు. అలాగే, కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బ్జడెట్ పై అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభించింది అని చెప్పారు. ఈ బ్జడెట్ లో ప్రధాని మోడీ పేద, మధ్య తరగతి, రైతులకు న్యాయం జరిగేలా చూశారని మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు.

# భవన నిర్మాణాల్లో సెల్ఫ్ డిక్లరేషన్

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణ అనుమతులపై రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంత స్థానిక సంస్థలే ఇక నుంచి అనుమతులు ఇచ్చేలా మార్గదర్శకాలు జారీ చేసింది. సీఆర్‌డీఏ మినహా అన్ని చోట్లా అనుమతులు జారీ చేసే అధికారాన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధి నుంచి పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 300 చదరపు మీటర్లు మించని నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో మార్పులు చేశారు. ఆర్కిటెక్టులు, ఇంజినీర్లు, టౌన్‌ఎ÷-లానర్లు కూడా దరఖాస్తు చేసేలా అవకాశం కల్పిస్తూ మార్గదర్శకాలు విడుదల చేసింది. లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్‌లు కూడా ఇంటి ఎ÷-లాన్‌ను ధ్రువీకరించి అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించింది. కేవలం నివాస భవనాలకు మాత్రమే ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు పోర్టల్‌లో ఎ÷-లాన్ అప్‌లోడ్ చేసేందుకు నిబంధనలను సరళతరం చేసింది.



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఇద్దరు, టీచర్ స్థానానికి ఒక్కరు నామినేషన్లు వేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్లను స్వీకరించారు. **గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి..**జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. టీచర్స్ ఎమ్మెల్సీకి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణానికి చెందిన ఇన్నారెడ్డి తిరుమల్ రెడ్డి నామినేషన్ వేశారు. మంగళవారం (04.02.2024) నాటికి మొత్తం 8 మంది గ్రాడ్యుయేట్ స్థానానికి, నలుగురు టీచర్ స్థానానికి నామినేషన్ వేశారు. గ్రాడ్యుయేట్, టీచర్ స్థానాలకు కలిపి మొత్తం 12 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కలెక్టర్ పమేలా సత్పతితో పాటు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే.మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవాలి




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: ఎల్ఐసి సంస్థలో విదేశీ పెట్టుబడులను, బీమా ప్రీమియంపై జీఎస్టీని ఎత్తివేయాలని మంగళవారం ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు ఎల్ఐసి శాఖ, సూర్యాపేటలో మధ్యాహ్న భోజన విరామ సమయం లో సమ్మె చేశారు. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి కామ్రేడ్ డి. ప్రభాకర్ ఐ సి ఇ. యు సెక్రటరీ సూర్యాపేట మాట్లాడుతు ఎల్ఐసి సంస్థలో విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవడమే కాకుండా, బీమా ప్రీమియంపై జిఎస్టిని తీసివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు చాంద్ పాషా, నరేష్ కుమార్ ,ఎల్లేష్ కుమార్, యాదయ్య, పాపయ్య, రమేష్, సంజీవయ్య,శంకర్, రామకృష్ణ, మురళి, యాదగిరిరాజు, రవికుమార్, సువర్ణ. ఏజెంట్లు దారం శ్రీనివాస్, మాల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

## సూర్యప్రభ వాహనంపై ఊరేగిన శ్రీరామ చంద్రమూర్తి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: ప్రతి ఒక్కరూ టిబి నిర్ధారణ పరిక్షలు చేయించుకుని తమ ఆరోగ్యం పరిరక్షించుకోవాలని సూర్యాపేట 45 వ వార్డు మాజి కౌన్సిలర్ గండూరి పావని అన్నారు. మంగళవారం విద్యానగర్ లోని గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి నిర్ధారణ, బిపి, షుగర్ పరీక్షలను గండూరి పావని క్రపాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 2016 లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రములో టిబి వ్యాధిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో టిబి వ్యాధి పరిక్షలు, నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారని, దాని ఫలితంగా టిబి వ్యాధిని 75శాతం వరకు అరికట్టడం జరిగిందని, నేడు కేంద్ర ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలతో పాటు బిపి, సుగర్ పరిక్షలను ఉచితంగా చేసి, టిబి పాజిటివ్ వచ్చిన వారికి మూడు నెలల పాటు మందులు ఇస్తారని అన్నారు. టిబి వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలని లేకపోతే శరీరంలో వ్యాపించి జీర్ణవ్యవస్థ ను దెబ్బతీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర రావు, బెజగంఫణి, మిట్టపల్లి రమేష్, బజ్జూరి శ్రీనివాస్, డాక్టర్ శివప్రసాద్, సూపర్వైజర్ ఏకస్వామి, సుష్మ ల్యాబ్ టెక్నిషియన్, ఎస్ పిఎల్ఇ వెంకట్, ఆశా కార్యకర్తలు విజయ, మణెమ్మ, శ్రీలత, కుక్కడపు భిక్షం, సందీప్, కళ్యాణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: మెట్పల్లి పట్టణ శివారులో గల మిషన్ భగీరథ పైప్లైన్ పనులను సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పైప్లైన్ లీకేజీలు, మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు నిరంతర నీటి సరఫరా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, సిబ్బంది కలెక్టర్ గారి సూచనలను పాటించి, ప్రాజెక్టు విజయవంతానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఓ రఘువరన్, మిషన్ భగీరథ ఈఈ శేఖర్ రెడ్డి, డి.ఈ. ప్రేమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి

## అర్బన్ పీ హెచ్ సీ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇతర రిజిస్టర్లు పరిశీలించారు. ఫార్మసీ నిర్వహణ పై పలు సూచనలు చేశారు. రోజు ఓపీ, ఈ నెలలో అర్బన్ పీ హెచ్ సీ పరిధిలో ఎన్ని డెలివరీలు కావాల్సి ఉందో ఆరా తీశారు. ప్రతి రోజూ దవాఖానలో 40 నుంచి 50 మంది వరకు వస్తారని, ఈ నెల లో అర్బన్ పీ హెచ్ సీ పరిధిలో 22 కాన్పులు కావాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి వైద్యురాలు సాహితి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్ని కాన్పులు సర్కార్ ఆసుపత్రిల్లోనే అయ్యేలా చూడాలని సూచించారు. రోగులకు కావాల్సిన అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లాలో ఓటర్ జాబితా సిద్ధం

## జిల్లా అదరపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: గ్రామపంచాయతీ ఎన్నికల ప్రిపరేషన్ కు సంబంధించి మంగళవారం కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవితో కలిసి రాజకీయం పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా 28 సెప్టెంబర్ 2024న రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా వార్డు వైస్ ఓటర్ జాబితాను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఆ సమయంలో కొన్ని కారణాల వలన రాష్ట్ర వ్యాప్తంగా 64 గ్రామపంచాయతీ ఓటరు జాబితాను ప్రచురణ చేయలేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెండింగ్ లో ఉన్న జిల్లాలోని 17 గ్రామపంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను తయారుచేసి ఈనెల 3 వ తేదీ నిన్న గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని, ఈరోజు జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో, రేపు 5 వ తేదీ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సిద్దిపేట రూరల్(15 జీపిలు)కొండపాక(1 జీపి ), అక్కన్నపేట (1జీపి) మండలాల్లో మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి 17 గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాను అందించడం జరుగుతుందని, 5వ తేదీ వరకు అబ్జెక్షన్స్ స్వీకరించి జిల్లా పంచాయతీ కార్యాలయం ద్వారా 6 తారీకు పరిష్కరించి 7 వ తేదీన తుది ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని ఏదైనా అభ్యంతరాలను తెలపాలని రాజకీయ పార్టీలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ అత్తు ఇమామ్, గయసుద్దీన్, టిఆర్ఎస్ పార్టీ మోహన్లాల్, మధుసూదన్ రెడ్డి, బీఎస్పీ బాబు, యాదగిరి, ఉమేష్ రాజు, ఏపిపి పున్నం రెడ్డి, వైఎస్ఆర్పిపి జగదీష్, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి ఉపాధి కల్పన లక్ష్యాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం మెదక్ మండలములో బాలానగర్ ఏరియా నందు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి షెడ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ యూనిట్ పెట్టడం ద్వారా రైతుకు ఆర్థిక అభివృద్ధి చేకూరే లాభనష్టాలను, వ్యాపార లావాదేవీలను స్వయంగా బి వీణ మహిళా రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి మొదటి దశలో ఉన్న షెడ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకుని యూనిట్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.ఒక కోటి రూపాయల వ్యయంతో ఈ యూనిట్ ప్రారంభించాల్సి ఉండగా. ఇందులో లబ్ధిదారిన వాటా 10 లక్షల కాగా, బ్యాంకు రుణం 40 లక్షలు ఉంటుందని తెలిపారు. యూనిట్ సబ్సిడీ 50 లక్షల లభిస్తుంది అన్నారు. 500 గొర్రెలు లేదా మేకలు 35 పొట్టేళ్లు లేదా మేక పోతులతో కూడిన బ్రీడింగ్ ఫారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వారికి 'నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్' ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద కేంద్ర ప్రభుత్వం రుణ సదుపాయం కల్పించిందన్నారు. ఔత్సాహకులు జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకంలో అనుభవం కలిగి ఉండాలన్నారు. త్వరితగతిన యూనిట్ ప్రారంభించి ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్ వెంకటయ్య, డాక్టర్లు లక్ష్మణ్, వినోద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత జల్సాల కోసం దొంగతనాలు



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి మెదక్ పోలీసులు.. జల్సాలకు, బెట్టింగ్ లకు అలవాటు పడి డబ్బుల కోసం ద్విచక్ర వాహనాలు అపి చిరునామా అడుగుతూ చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న ఇద్దరు యువకులను పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు మెదక్ ఎస్ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మెదక్ డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మెదక్ పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదీర్, మహమ్మద్ అబ్దుల్ షఫీ ఇద్దరు వారి స్నేహితుడైన మహమ్మద్ హాఫీజ్ వద్ద నుండి బైక్ తీసుకొని. చైన్ స్నాచింగ్కు పాల్పడుతున్నట్లు ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం ఔరంగాబాద్ శివారులో వాహనాలు తనిఖీచేస్తుండగా అనుమానస్పదంగా యూనికాన్ బైక్ పై వెళ్తున్న ఇద్దరిని ఆపే ప్రయత్నం చేయగా తప్పించుకొని పారిపోయారు. పోలీసులు వారిని వెంబడించి హావేలి ఘనపూర్ లో విచారణ చేయగా.మండల పరిధిలోని ముత్తాయి కోట, జక్కన్నపేట, బూరుగుపల్లి శివారులో చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డట్టు తెలిపారు. వారి నుంచి ఆరు తులాల బంగారం,రెండు హెల్మెట్లు , ఒక ద్విచక్ర వాహనాన్ని రికవరీ చేసినట్లు తెలిపారు. అలాగే కామరెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపూర్, రాజంపేట, బిక్నూర్ మండలం జంగంపల్లి శివారులో ఆరు తులాల బంగారాన్ని చైన్ స్నాచింగ్ చేసినట్టు తెలిపారు.. కామరెడ్డి లో చైన్ స్నాచింగ్ లో దోచుకున్న బంగారాన్ని హైదరాబాదులోని వాల్యూ గోల్డ్ లో అమ్మగా వచ్చిన 208,293 నగదును చెరిసగం పంచుకున్నారనీ పేర్కొన్నారు. వాల్యూ గోల్డ్ వారికి కూడా నోటీస్ ఇచ్చామని దాన్ని కూడా రికవరీ చేస్తామని ఎస్పీ తెలిపారు. యువకుల మీద తల్లి దండ్రులు మీద నిఘా ఉంచాలని యువత మంచి మార్గంలో నడిచేటట్టు ఆదర్శంగా ఉండాలని కోరారు.

# క్యాన్సర్ ను తరిమికొడదాం



సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీల్లో భాగంగా చీర్లవంచ, హనుమాజీపేట, వేములవాడ ఆరోగ్య ఉపకేంద్రమును తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా వైద్యాధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్ర ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాల గురించి సమీక్షించినారు. క్యాన్సర్ డే సందర్భంగా మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ లపై ఆరోగ్యము అలవాట్లు ఆహారపు పట్ల జాగ్రత్తగా ఉండి క్యాన్సర్ మహమ్మారిని తరిమి కొట్టాలని అవగాహన కల్పించినారు. ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలు సాధించని ఎడల చర్యలు గైకొంటామని వైద్య సిబ్బందికి సూచించినారు. ఈ కార్యక్రమంలో చిర్లవంచ వైద్యాధికారి డాక్టర్ శరణ్య, హనుమాజీపేట ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ, ఎం.ఎల్.హెచ్.పి, సి హెచ్ ఓ సత్యనారాయణ సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వరంగల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: అతను బోలా శంకరుడు లాంటివాడు.. తన వద్ద ఉన్నది ఏదైనా ఇచ్చేసి కోరిన వారి కోరికలు తీర్చే శంకరుడు అతడు.. అయ్యో పాపం ఇది ఇతిహాస కాలము ఇంకోటి అయితే బాగుండేది కానీ అతను శంకరుడివలే కాకుండా తన జేబులు నింపుకొని ఇతరుల జేబులని నింపే కలికాలం శంకరుడటా..ఇంకేముంది ప్రభుత్వ సోమ్మను తన ఇష్టం వచ్చినట్టుగా పంచి పెడుతూ సొంత లాభాన్ని చూసుకుంటున్న మైనింగ్ అధికారుల లీలలతో అనుమతులు లేకుండా స్టోన్స్ క్రషర్ల నిర్వహణ ఇదేచ్ఛగా సాగుతున్న పరిస్థితి ఇక్కడ సర్వసాధారణంగా మారింది వరంగల్ హనుమకొండ జిల్లాల మైనింగ్ అధికారుల నిర్వాకంతో అనుమతులు లేకుండా స్టోన్స్ క్రషర్ల నిర్వహణ సాగుతుందన్న ఆరోపణలు జిల్లాలో జోరుగా వినిపిస్తున్నాయి తెలంగాణ ప్రభుత్వం మైనింగ్ వివరాలను ఎంతో పగడ్బందీగా అమలు చేస్తున్న పరిస్థితులు ఓ పక్క ఉండగా వరంగల్ హనుమకొండ జిల్లాలలోని మైనింగ్ శాఖలో పెద్ద అధికారిగా ఉన్న లీలలతో ప్రజాధనం పక్కదారి పడుతుందన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండవలసిన అధికారులు మామూళ్లకు లొంగిపోయి అనుమతులు లేకుండా క్రషర్ యజమానులకు దాసోహం కావడం వెంటనే ప్రజలు నిలదీస్తున్నారు నెలకు వేళల్లో జీతాలు తీసుకొని ఇలాంటి తప్పుడు మార్గాలలో పని చేయడం వెంటనే ప్రజలు చర్చించుకుంటున్నారు వివరాల్లోకి వెళితే వరంగల్ హనుమకొండ మైనింగ్ అధికారి అందని కాడికి అందినంత దోచుకుంటున్నాడు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి హనుమకొండ జిల్లా మైనింగ్ శాఖ ఇన్చార్జి అధికారిక పనిచేస్తున్న ఆయన తన ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నట్లుగా ప్రజల ఆరోపిస్తున్నారు ధర్మసాగర్ మండలంలోని శ్రీ శక్తి స్టోన్స్ క్రషర్ బ్లాస్టింగ్ అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేస్తూ క్వారీ నిర్వహిస్తున్నారని దీనికి మైనింగ్ శాఖ అధికారి అన్నదండలు లభిస్తున్నాయి అన్న పుకార్లు వినిపిస్తున్నాయి శ్రీ శక్తి స్టోన్స్ క్రషర్ కొంతమంది వ్యక్తులు జీవనోపాధి కోసం అనుమతులు తీసుకోగా దాన్ని కొందరు లీజుకు తీసుకొని గలీజ్ దంతాలు కొనసాగిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి దానికి తోడు కాజీపేట మండలంలోని సర్వేనెంబర్ 69 లోపల శ్రీ రామాంజనేయ స్టోన్స్రక్చర్కు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతుంది శ్రీ రామాంజనేయ స్టోన్స్ క్రషర్ ప్రభుత్వ స్థలంలో ఉన్నప్పటికీ వాటిపై జిల్లా మైనింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటున్నారు అర్థం కావడం లేదని ప్రజలు నిలదీస్తున్నారు వరంగల్ జిల్లాలోని నెక్కొండ సమీపంలో మొరం తవ్వకానికి మైనింగ్ అధికారులు పెద్ద మొత్తంలో మామూలు తీసుకొని అనుమతులు ఇచ్చారని స్థానికంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. **చేతివాటంతో ప్రభుత్వాదానికి గండి :** కంచె చేనివేసిన చందంగా మైనింగ్ అధికారుల చేతివాటంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండిపడుతుందన్నారు వరంగల్ హనుమకొండ జిల్లాలలో వినిపిస్తున్నాయి ఈ జిల్లాల పరిధిలో ఉన్న కంకర మిల్లుల నిర్వహణలో పెద్ద ఎత్తున లోపలి జరుగుతున్నట్టుగా ప్రజలనుకుంటున్నారు వరంగల్ అనుమకొండ



జిల్లాలోని కంకర మిల్లుల పైన గత కొన్ని నెలలుగా పెద్ద మొత్తంలో అనుమతుల కంటే ఎక్కువగా రాయిని తీసారన్న ఉద్దేశంతో వీటి పైన పెనాల్టీని వేశారు అయినప్పటికీ వీటిని వేటిని పట్టించుకోకుండా క్రషర్ యజమానులు అధికారులు అండదండలతో అక్రమంగా నిర్వహిస్తుండడం చర్చనీయాంశంగా మారింది హనుమకొండ జిల్లాలో ధర్మసాగర్ కాజీపేట మండలాలలో ఫ్రెషర్ల నిర్వహణ మైనింగ్ అధికారులకు తెలిసినప్పటికీ వాటిపై చర్యలు తీసుకోకపోవడం చర్చనీయం సంఘమారింది వీటి వెనుక మైనింగ్ అధికారుల అవినీతి బాగోతమే ప్రధాన కారణం అని ప్రజలు భావిస్తున్నారు. **చర్యలకు ముందుకు రాని అధికారులు :** హనుమకొండ వరంగల్ జిల్లాలలో అనుమతులు లేకుండా నడుపుతున్న స్టోన్స్ క్రషర్లపై మైనింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడానికి ఎందుకు ముందు కు రావడంలేదని జిల్లా ప్రజల ప్రశ్నిస్తున్నారు లీజుల పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు చర్చించుకుంటు న్నారు ధర్మసాగర్ మండలంలోని శ్రీ శక్తి స్టోన్స్ క్రషర్ అక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిసినప్పటికీ ఇన్చార్జి మైనింగ్ అధికారి చూసి చూడనట్టు ఉండటం వెనుక మతాలపై ఏమిటంటే జిల్లా ప్రజల ప్రశ్నిస్తున్నారు అదేవిధంగా కాజీపేట మండలంలోని అమ్మవారిపేట లోని శ్రీ రామాంజనేయ స్టోన్స్ ప్రెషర్కు ఎలాంటిపర్మిషన్లుఉన్నాయో ప్రజలకు చెప్పాలని అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం రోజే అక్రమ వలసల్ని నిలువరిస్తామని, అమెరికా చరిత్రలోనే అతి పెద్దదైన 'బహిష్కరణ' ప్రక్రియను ప్రారంభిస్తామని గట్టిగా చెప్పారు. తాజాగా ట్రంప్ వ్యాఖ్యలు ఆచరణరూపం దాల్చాయి. అమెరికాలో ఉన్న భారతీయ అక్రమ వలసదారుల్ని ట్రంప్ ప్రభుత్వం సి-17 మిలటరీ విమానంలో పంపిస్తోంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖా కార్యదర్శి మార్కో రూబియా సోమవారం తెలిపారు. అయితే వలసదారులతో విమానం బయలుదేరింది కానీ.. 24 గంటలైనా.. విమానం తిరిగి రాలేదు అని అమెరికా న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్‌కి ఓ అధికారి తెలిపారు. అయితే అమెరికాలోని భారతీయుల్ని బహిష్క రించడంపై మార్కో రూబియో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ, భారత విదేశాంగ శాఖామంత్రి ఎస్ జైశంకర్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో త్వరలో చర్చలు జరపనున్నారని ఆయన అన్నారు. కాగా, ఈ అక్రమ వలస దారుల బహిష్కరణ ప్రక్రియకు అమెరికా పరిపాలనా యంత్రాగం మిలటరీ సహాయాన్ని కోరింది. దీంతో వలసదారులను సైనిక విమానాల వారి స్వదేశాలకు పంపించే ప్రయత్నం జరుగుతోంది.

# తెలంగాణ గట్టుపై ఆసక్తికర రాజకీయాలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: హైదరాబాద్ కేంద్రంగా.. తెలంగాణ గట్టు మీద ఇంట్రెస్టింగ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా పీక్‌లెవల్ పొలిటికల్ హీట్‌ను క్రియేట్ చేస్తోంది. రేపే ఎన్నికలు ఉన్నాయన్నంతగా అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ ఏ మాత్రం తగ్గడం లేదు. సరిగ్గా ఇదే టైమ్‌లో గులాబీ బాస్ కేసీఆర్ సడెన్ ఎంట్రీ ఇచ్చారు.అంతేకాదు తాను కొడతే మామూలుగా ఉండదంటూ..కాంగ్రెస్ సర్కార్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఆయన మాటలు ఓ వైపు ప్రకంపనలు రేపుతుండగానే..మరోవైపు హస్తం పార్టీ ఎమ్మెల్యేల సీక్రెట్ మీటింగ్ అంటూ వార్త తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 10 మంది ఎమ్మెల్యేలు.. సీక్రెట్ మీటింగ్ పెట్టుకున్నారంటూ న్యూస్ చక్కర్లు కొడుతుండటంతో టీపాలిటిక్స్‌లో హైవోల్టేజ్ హీట్ కనిపిస్తోంది.కేసీఆర్ అసెంబ్లీకి రావాలి..సర్కార్‌కు సలహాలు ఇవ్వాలంటూ..సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎన్నిసార్లు రెచ్చగొట్టినా..ఫామ్‌హౌస్‌కే పరిమితం అయిన గులాబీ బాస్ కేసీఆర్..శుక్రవారం రోజు ఎంటర్ దీ డ్రాగన్ అంటూ హాట్ కామెంట్స్‌తో న్యూస్ మేకర్ అయ్యారు. తాను కొడితే మామూలుగా ఉండదంటూ రేవంత్ సర్కార్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు.ఇలా కేసీఆర్ మాస్ వార్నింగ్ ఇచ్చారో..? లేదో..? మూడు గంటలైనా గడవక ముందే..కాంగ్రెస్ ఎమ్మెల్యేల సీక్రెట్ మీటింగ్ అంటూ ఓ వార్త బయటికి వచ్చింది. ఇద్దరు మంత్రుల తీరుపై..అసంతృప్తిగా ఉన్న కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్య మీటింగ్ పెట్టుకునారన్న వార్త.. రేవంత్ సర్కార్‌లో ఒక్కసారిగా కలవరానికి దారి తీస్తే..గులాబీ శిబిరంలో మాత్రం ఉత్సాహం నింపుతోందట.సీక్రెట్ భేటీ అంటూ జరుగుతున్న ప్రచారంపై సదరు ఎమ్మెల్యేలు ఆగ్రహంతో ఊగిపోతు న్నారు. మీటింగ్ లేదు..గీటింగ్ లేదంటూ చెప్పుకొస్తున్నారు. అంతేకాదు ఇదంతా కేసీఆర్ కుట్ర అంటూ మరో కోణాన్ని తెరమీ దకు తెచ్చారు. అక్కడితో ఆగకుండా బీఆర్ఎస్ సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.ఇదంతా బయటికి బాగానే ఉన్నా..దాల్ మే కుఛ్ తో కాలా హై..అన్న గుసగుసలు అయితే వినిపిస్తున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీ..ఏ ఒక్క పని కావడం లేదని ఆవేదనలో హస్తం పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారట. ముఖ్యంగా బిల్లులు ఇవ్వడం లేదని అమాత్యుల దృష్టికి తీసుకెళ్తే పెద్దగా పట్టించుకోవడం లేదట. ఇప్పటివరకు నాలుగు గోడల మధ్య వ్యక్తం చేస్తున్న వాళ్ల గోడే..సీక్రెట్ మీటింగ్ వరకు వెళ్ళిందన్న చర్చ బలంగా వినిపిస్తుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఒక యువ ఎమ్మెల్యే..కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో భేటీని ఆర్గనైజ్ చేశారట. సదరు ఎమ్మెల్యే తన ఫామ్‌హౌస్‌లో డిన్నర్ ఏర్పాటు చేసి సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఆహ్వానించారట. దాదాపు పది మంది ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశానికి వెళ్లినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ భేటీలో ప్రధానంగా.. తమ ఎదురవుతున్న ఇబ్బందులపైనే చర్చించా రట. డిన్నర్‌కు పిలిచిన ఎమ్మెల్యే మొదట తన నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులు.. అందుకు ఒకరిద్దరు మంత్రులు పెడుతున్న ఇబ్బందులను ప్రస్తావించారట. ఒక కీలక మంత్రి తనను సతాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారట. డిన్నర్‌కు అటెండ్ అయిన మిగత ఎమ్మెల్యేలు కూడా ఆయనతో కోరస్ కలిపారట. తమ పరిస్థితులను వివరించుకుంటూ గోడు వెళ్లబోసుకున్నారట.చాలామంది మంత్రులు అసలు ఎమ్మెల్యేలకు టైమ్ ఇవ్వడం లేదని సమావేశంలో చర్చించుకున్నారట. 11 మంది మంత్రులలో.. సగానికి పైగా మంత్రులు ఎమ్మెల్యేలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారట. కొందరు మంత్రులు అయితే కనీసం ఫోన్ చేసినా లిఫ్ట్ చేయట్లేదని ఫ్రస్టేట్ అయ్యారట ఎమ్మెల్యేలు. కొందరు మినిస్టర్లు గంటలకొద్దీ బయట వెయిట్ చేయిస్తున్నారని..ఇంకొందరు మంత్రులు తమ నియోజకవర్గంలో వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తున్నారంటూ అగ్గిమీద గుగ్గిలం అయ్యారట ఎమ్మెల్యేలు. ఇలా ఎమ్మెల్యేల సమావేశం..డిన్నర్ భేటీ కాస్త..సీక్రెట్ మీటింగ్ అని ప్రచారం జరిగిందట.మంత్రుల తీరుపై ఇప్పటికే ఒకసారి ఫిర్యాదు చేసినా వారిలో ఏమాత్రం మార్పు రావడం లేదని ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేశారట. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మందలించినా మంత్రుల్లో మార్పు రావడం లేదట. అమాత్యులు తమ వ్యక్తిగత పనులపై ఫోకస్ పెట్టుకు ంటే..పార్టీ తీవ్రంగా నష్టపోతుందని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అంతా భావిస్తున్నారట. ఈ పరిణామాలన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారట. ఇదే విషయం బయటకు లీక్ అయిందంటున్నారు.కాస్త రహస్య సమావేశమని.. అటు కాంగ్రెస్‌లో..ఇటు తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ క్రియేట్ చేస్తోంది. ఇలా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రత్యేక డిన్నర్ భేటీ..తెలంగాణ పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది. పైకి సీక్రెట్ మీటింగ్ లేదు..ఏమీ లేదని అంటున్నా దాల్ మే కుచ్ కాలా హై అన్న చర్చ అయితే జరుగుతోంది. నిజంగానే ఎమ్మెల్యేలు రహస్య భేటీ అయ్యారా లేక దీని వెనుక ఇంకేమైన మతలబు ఉందా అనేది వేచి చూడాలి మరి.

# ప్రజలందర్ని చల్లంగా చూడు తల్లి..!

**-ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకున్న 'పొందేం'**

**-సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం ఆలయ కమిటీ**



దుమ్ముగూడెం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: మండల కేంద్రంలోని జరుగుతున్న ముత్యాలమ్మ జాతరకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం ముత్యాలమ్మ జాతరకు వచ్చిన పొందేం వీరయ్య కు ఆలయ కమిటీ సభ్యులు భాజా భజంత్రీలతో సాదరంగా ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పొందేం వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజాలందర్ని చల్లంగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా వృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో విరాజిల్లాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ముత్యాలమ్మ జాతర విజయవంతంగా నిర్వహించడం పట్ల కమిటివారిని జాతర నిర్వాహకులను గ్రామస్తులను అభినందించారు.

# మంథని ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన ఇనుముల సతీష్



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: మంథని ప్రెస్ క్లబ్ కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన మంథని ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి మంథని మాజీ ఉపసర్పంచ్, హైకోర్టు అడ్వకేట్ ఇనుముల సతీష్ అభినందనలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, ఉపాధ్యక్షుల బర్ల సంపత్ పటేల్ ,ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శిగంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు లతో పాటు ,ఎన్నికల అధికారిగా వ్యవహరించిన పాత్రికేయులు కొమురోజు మారుతి ,సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, ఆర్ల బాపు లను ఇనుముల సతీష్ శాలువాలతో సత్కరించారు.భవిష్యత్ లో ప్రెస్ క్లబ్ కు అవసరమైన న్యాయసహాయం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# కేశినేని నాని ఎక్కడ...

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: విజయవాడ మాజీ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని ఎన్నికల తర్వాత పూర్తిగా కనుమరుగయిపోయారు. రాజకీయంగా ఆయన తీసుకున్న నిర్ణయం ఆయన గెలుపుకు ఫుల్ స్టాప్ పెట్టేసింది. గెలిచే పార్టీ నుంచి ఓటమిని తెచ్చిపెట్టే పార్టీ వైపు ఆయన మొగ్గుచూపారు. కనీసం ట్రాక్ రికార్డు చూసైనా కేశినేని నాని తన నిర్ణయాన్ని తీసుకోలేదని ఆయన సన్నిహితులు అంటున్నారు. వాపును చూసి తన బలం అనుకుని ఆయన నిలువునా మునిగిపోయారని భావించారు. వ్యాపారంలనూ, రాజకీయాల్లోనూ కేశినేని నాని ఇబ్బందులు పడటానికి ఆయన ఇగో కారణమని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. పట్టువిడుపులకు పోకపోవడం వల్లనే హ్యాట్రిక్ సాధించి రికార్డుల కెక్కాల్సిన కేశినేని నాని అజ్ఞాతంలోకి వెళ్లారంటున్నారు. కేశినేని నానికి తొలి నుంచి కొంత దూకుడు ఎక్కువ. నిర్ణయాలు తీసుకోవడంలో వెనకా ముందూ ఆలోచించరు. అసలు విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో మూడు సార్లు వరసగా గెలిచిన వారు లేనే లేరు. అదొక సెంటిమెంట్ కావచ్చు. లేక బెజవాడ వాసులు హ్యాట్రిక్ విజయానికి మొగ్గుచూపకపోవచ్చు. విజయవాడ లోక్ సభ నియోజకవర్గంలో ఇప్పటి వరకూ రెండుసార్లు వడ్డే శోభనాద్రీశ్వరరావు, లగడపాటి రాజగోపాల్, చెన్నుపాటి విద్య మాత్రమే గెలిచారు. ఒకే ఒక్కరు మూడు సార్లు విజయం సాధించారు. కానూరి లక్ష్మణరావు 1962, 1967, 1971 లో గెలిచారు. ఆ తర్వాత అంటే 1971 తర్వాత అంటే ఐదు దశాబ్దాల నుంచి మూడు సార్లు వరసగా గెలిచిన వారు లేనే లేరు.కానీ కేశినేని నాని మాత్రం మూడోసారి తాను గెలుస్తామని భావించారు. టీడీపీని తక్కువగా అంచనా వేశారు. ఢిల్లీలో తనకంటూ ఒక ప్రత్యేకత ఉందని ఆయన భావించారు. చంద్రబాబు ఢిల్లీ వచ్చినప్పుడు కూడా కనీసం బొకే ఇచ్చేందుకు కూడా ఆయన నిరాకరించి పార్టీ అగ్రనాయకత్వం ఆగ్రహానికి గురయ్యారు. మరొకవైపు లోకేష్ నాయకత్వాన్ని కూడా కేశినేని నాని ప్రశ్నించే పరిస్థితికి వచ్చింది. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో టీడీపీ నేతలతోనూ సఖ్యతగా మెలగలేదు. దేవినేని ఉమ, బోండా ఉమ, బుద్దా వెంకన్న వంటి వారితో కయ్యానికి దిగారు. ఇలా అనేక రకాలుగా కేశినేని నాని తీసుకున్న నిర్ణయాలకు ఆయన సోదరుడు కేశినేని శివనాథ్ తోనే టీడీపీ చెక్ పెట్టగలిగింది. 2024 ఎన్నికలకు ముందు అనూహ్యంగా వైసీపీలో చేరి పోటీ చేసి ఓటమి పాలయిన కేశినేని నాని తన ఓటమిని జీర్ణించుకోలేకపోయారు. వ్యాపారాన్ని క్లోజ్ చేసినట్లుగానే ఆయన రాజకీయాల నుంచి కూడా నిష్క్రమించినట్లు ప్రకటించారు. కానీ ఎన్నికల నాటికి మళ్లీ కేశినేనినాని బయటకు వస్తారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతానికి కేశినేని నాని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. సన్నిహితులకు, ఆయను నమ్మి పదేళ్ల పాటు వెంట తిరిగిన వారికి కూడా అందుబాటులో లేరని చెబుతున్నారు. తిరిగి టీడీపీలోకి వస్తారా? లేక వైసీపీలో యాక్టివ్ అవుతారా? అన్నది చెప్పలేని పరిస్థితి. మొత్తం మీద బెజవాడ



పార్లమెంటు ట్రాక్ రికార్డు తెలిసీ కేశినేని నాని చేసుకున్న స్వయంకృతం ఆయనను అజ్ఞాతంలోకి పంపేలా చేసిందన్న కామెంట్స్ వినడుతున్నాయి.



ప్రపంచంలో ఎన్నో చెట్లు ఉన్నాయి. ఇవి మనుషులకు ఆరోగ్యంతో పాటు ఆదాయాన్ని కూడా ఇస్తుంది. చెట్లు ఉండటం వల్ల ప్రకృతి పచ్చగా ఉండటంతో పాటు ఆరోగ్యంగా ఉంటారు. మనుషులు అందరికీ కూడా స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుంది. ఇండియాలో కొన్ని చెట్లను దేవునితో కొలుస్తారు. కొన్ని చెట్లను ఎంతో భక్తితో పూజిస్తారు. అయితే మన ఇండియాలో ఎన్నో పెద్ద చెట్లు ఉంటాయి. అందులో మర్రి చెట్టుకు ఓ ప్రత్యేకత ఉంది. ఈ చెట్టుకు ఎక్కువగా పూజలు చేస్తుంటారు. అయితే ప్రపంచంలోని అతి పెద్ద మర్రి చెట్టు మన దేశంలోనే ఉంది. మిగతా చెట్లతో పోలిస్తే మర్రి చెట్టు ఎంతో పెద్ది. అందులో ప్రపంచంలోని అతిపెద్ద మర్రి చెట్టు ఏపీలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కదిరి అనే చిన్న గ్రామంలో తిమ్మమ్మ మరిమాను అని ఆ మర్రి చెట్టును పిలుస్తారు. ప్రపంచంలోనే అతిపెద్ద మర్రి చెట్టుగా పేరు పొందిన ఇది మొత్తం 5 ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ భారీ మర్రి చెట్టు 19,107 చదరపు మీటర్ల పందిరి ఉంటుంది. అయితే ఈ చెట్టు వెనుక ఓ స్టోరీ కూడా ఉంది. అసలు ఈ చెట్టుకి తిమ్మమ్మ మారిమాను అనే పేరు ఎలా వచ్చింది? పూర్తి వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.తిమ్మమ్మ మరిమాను అనే పేరుకు పాత కాలం నుంచి స్థల పురాణాలున్నాయి. 15వ శతాబ్దంలో తిమ్మమ్మ అనే మహిళ తన భర్త అంత్యక్రియల చితిపై తన జీవితాన్ని అర్పించే ఆచారాన్ని చేపట్టింది. అయితే వీటిని కాల్చిన చెక్క నుంచి

ఈ రకమైన మర్రి చెట్లు ప్రకృతిని కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వీటి బలమైన మూలాలు నేల కోతను నిరోధించడంలో బాగా సహాయపడతాయి. పెద్ద కొమ్మలు ఉన్న జంతువులు నివసించడానికి ఈ చెట్టు బాగా సహాయపడుతుంది. అలాగే ఎన్నో పక్షులు, గబ్బిలాలు, కీటకాలు, చిన్న క్షీరదాలు ఆశ్రయం కోసం చెట్టుపై ఆధారపడతాయి. ఇది స్థానిక వన్యప్రాణులు విషయంలో బాగా సహాయపడుతుంది. తిమ్మమ్మ మరిమాను సంవత్సరాలుగా ఎన్నో తుఫానులు వచ్చినా కూడా చెట్టు అలాగే ఉంది. అయితే ఈ చెట్టులో ఆత్మలు లేదా దేవతలు నివసిస్తారని చాలా మంది నమ్ముతారు. ఈ చెట్టు కింద రాత్రిపూట నిద్రపోవడం చాలా ప్రమాదకరమని కూడా అంటుంటారు. అయితే దీనికి వెనుక ఓ కారణం ఉంది. ఎందుకంటే చెట్లు రాత్రిపూట కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తాయి. ఇవి ఆక్సిజన్ స్థాయిలని తగ్గిస్తుంది. దీని వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందదు. అలాగే మర్రి చెట్లను సజీవ శవపేటికలు అని కూడా అంటారు. అందుకే నిద్రపోకూడదని చెబుతుంటారు. అయితే ఈ తిమ్మమ్మ మరిమాను చెట్టు 550 సంవత్సరాలకు పైగా తుఫానులు నుంచి బయటపడింది. ఈ చెట్టు ప్రతీ ఏడాది పెరుగుతూనే ఉంది.

దేవుని రవీందర్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో దేవునూరి రవీందర్ మాట్లాడుతూ ఉచితంగా తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఉచితంగా న్యాయ సేవలు అందించానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల పక్షాన పోరాడుతూ , నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వంతో పోరాడి ఫ్యాక్టరీలు, ఇతర సంస్థలలో ఏర్పాటు చేసే విధానం కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతిని కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు చదువుకొని అవకాశం కల్పించే విధానం పోరాడుతానన్నారు. పోటీ పరీక్షల్లో నిరుద్యోగులకు ఉచితంగా దరఖాస్తు చేసుకునే విధానం పోరాడుతానన్నారు. పట్టభద్రుల ఉద్యోగం పొందాక వారికి పెన్షన్ విషయంలో గానీ ఇలాంటి రాజీ లేకుండా ఉండే విధంగా పోరాడుతానన్నారు. నేను ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చుతానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు, పట్టభద్రుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే నిరాహార దీక్షకు కూడా వెనకాడనన్నారు. అందువలన ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని పట్టబద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పత్రి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలాహొ అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్హొమాట్లాడుతూ చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు.హొబౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు. ప్రపంచంలోని ఎథెన్స్ లోని పార్థినన్, ఈజిప్టు కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్ కు చర్యలు చేపట్టాలని, కాటేజీ ల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు. ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురవాస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆగని రైలు...

సికింద్రాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రైల్వేకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర బడ్జెట్ మొత్తం త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్ కేంద్రంగానే రూపొందించారు తప్పా.. మిగతా రాష్ట్రాల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అంటున్నారు. ముఖ్యంగా.. కోకాపేట కోచ్ ఫ్యాక్టరీ పై ఎలాంటి స్పందన లేకపోవడాన్ని రాష్ట్ర నాయకత్వం విమర్శిస్తోంది. రైల్వేస్టేషన్ ఆధునీకరణ, డబ్లింగ్ పనుల కు కూడా బడ్జెట్లో పెద్దగా కేటాయింపులు జరపలేదని అంటున్నారు. బడ్జెట్లో రైల్వేలకు భారీ నిధుల ప్రకటన ఉంటుందని మొదటి నుంచి ఆశ పెట్టుకున్నారు. కానీ అనుకున్న అంచనాలకు దరిదాపుల్లోనూ కేటాయింపులు రాలేదు.రైల్వే శాఖకు మొత్తంగా రూ.2,65,200 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా.. అందులో అత్యధికంగా భద్రత, ఎలక్ట్రిఫికే షన్ కి కేటాయించారు. రైల్వే బడ్జెట్ లో పెన్షన్ ఫండ్ కింద రూ.66 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపిన కేంద్రం.. కొత్త లైన్లు వేయటానికి రూ.3,235 కోట్లు వెచ్చించనుంది. రైల్వే సేఫ్టీ ఫండ్ కు రూ.45, 000 కోట్లు కేటాయిస్తూ నిర్మలా సీతారామన్ ప్రతిపాదనలు చేశారు. కాగా.. ఈ మొత్తం బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారం టూ తెలంగాణ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిగతా బడ్జెట్ తో పాటు రైల్వే బడ్జెట్ లో ను రాష్ట్రానికి నిరాశ మిగిల్చారని అంటున్నారు. రాష్ట్రంలో విపక్ష పార్టీ అధికారంలో ఉండటంతోనే ఈ వివక్ష చూపించారు అంటున్న రాష్ట్ర నాయకులు.. బీహార్ల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్కడే భారీగా నిధులు కేటాయించిం దని, తెలంగాణ ప్రభుత్వానికి మాత్రం మొండి చెయ్యి చూపిందని ఆగ్రహిస్తున్నారు.కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులకు భారీగా కేటాయింపులు చేస్తారని తెలంగాణ ప్రభుత్వం ఆశించింది. ఇందుకోసం ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్న కొత్త రైల్వే మార్గాలు, రైళ్లు, అదనపు లైను నిర్మాణానికి ఏకంగా రూ.83 వేల కోట్ల అవసరమవుతాయని అంచనాలు వేసిన రాష్ట్ర అధికారులు.. ఈ



మేరకు కేంద్ర ప్రభుత్వానికి అనేకమార్లు విన్నపాలు పంపించారు. తెలంగాణలోని ఇంకా తొమ్మిది జిల్లాలకు అసలు రైలు మార్గమే లేకపోవడంతో ఆయా జిల్లాలకు రైల్వే సౌకర్యం కల్పించాలని తెలంగాణ వాసులు ఎప్పటినుంచో కోరుతున్నారు. అయినా వీటిలో వేటిపై కేంద్రం కరుణ చూపించలేదు.తెలంగాణ ప్రభుత్వం రైల్వే ప్రాజెక్టులో నిధులు దక్కుతాయని ఆశించిన వాటిలో వేటికీ నిధులు దక్కలేదు. హైదరాబాద్ నగరంలో మెట్రో రైల్ రెండో దశ విస్తరణను పెద్ద స్థాయిలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం ఆశించగా నిరాశే ఎదురైంది. కొత్తగా నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా రీజనల్ రింగ్ రైల్వే లైన్ నిర్మిస్తామని కేంద్రంలో గతంలో తెలపగా.. దానికి రూ.12,500 కోట్లు కావాలని ప్రాథమిక అంచనా వేశారు. ఈ విషయమై కేంద్రం నోరు మెదపలేదు.శంషాబాద్ విమానాశ్రయం నుంచి విజయవాడకు 220 కిలోమీటర్ల వేగంతో వెళ్లే సెమీ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్టుకు గతేడాది రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. దీని సర్వే ఏడాదిగా జరుగుతుండగా.. ఈ ప్రాజెక్టుకు ఎటువంటి నిధులు కేటాయింపులు చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వీటితో పాటే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కానీ, రాష్ట్రంలో మూడు రైల్వే లైన్ నిర్మాణం గురించి కానీ కేంద్రం పెద్దగా పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు

# రాయలసీమ జిల్లాలే లక్ష్యంగా.. టీడీపీ పండుగ

కర్నూలు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: మొన్నటి ఎన్నికల్లో గెలిచాం. అధికారంలో ఉన్నా..ఇక అంతా లైట్ అంటే కుదరదు. వచ్చే ఎన్నికల కోసమే కాదు..ఫ్యూచర్ ప్లానింగ్ కూడా పకడ్బందీగా ఉండాలంటున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. రాయలసీమలో వైసీపీని తిరిగి పుంజుకో వ్వకుండా వ్యూహాలు రచిస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వ పరంగా రాయల సీమ నాలుగు జిల్లాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది వైసీపీ.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెగ్యులర్ పర్యటనలు..సీఎం చంద్రబాబు అభివృద్ధి పేరుతో రాయలసీమ వాసులకు మరింత దగ్గరయ్యే ప్రయ త్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే మహానాడుకు రాయలసీమనే వేదికగా ఎంచుకుంది టీడీపీ. పైగా జగన్ ఇలాఖ కడపలో పసుపు పార్టీ సంబురం హోరెత్తబోతోంది.మహానాడు టీడీపీకి ఒక పండుగ. పార్టీలో ఉన్న క్యాడర్ మొత్తం ఎంతో ఉత్సాహంగా పాల్గొంటుంది. 2023లో రాజమండ్రిలో టీడీపీ మహానాడు జరిగింది. ఆనాడు రాజమండ్రిలో నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా పార్టీ కార్యక్రమాలు సాగాయి. సూపర్ సిక్స్ పథకాల గురించి ఆనాడే ప్రస్తావించారు. దాంతో గోదావరి జిల్లాలలో రాజకీయం గేర్ మార్చింది మహానాడు. అలా వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కకుండా చేసి కూటమి కట్టి మరీ టీడీపీ గోదావరి తీరంలో రాజకీయాన్ని తమ వైపు తిప్పుకుంది. ఇక 2024లో మహానాడు నిర్వహించలేదు. అప్పటికి ఏపీలో ఎన్నికలు పూర్తి అయిపోయాయి. ఫలితాల కోసం వేచి చూసే పరిస్థితి ఉంది. దాంతో ఈ సారి ఘనంగా నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు.ఇప్పుడు టీడీపీ బంపర్ విక్టరీ కొట్టి పూర్తి ఉత్సాహంలో ఉంది. పైగా వైసీపీ దారుణమైన ఓటమిని మూటగట్టుకుని..నేతల వరుస రాజీనామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో కడపలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించింది టీడీపీ. మే 27, 28 తేదీల్లో జరిగే మహనాడుకు ఇప్పటి నుంచే సన్నాహాలు చేయాలని పార్టీ నుంచి ఆదేశాలు వెళ్ళాయి. కడప గడపలో వైసీపీని కోలుకోకుండా చేయడం జగన్ సొంత ఇలాకాలో బస్తీమే సవాల్ విసరడం ద్వారా సీమలో రాజకీయాన్ని ఏకపక్షం చేయాలని టీడీపీ వ్యూహ రచన చేస్తోంది.52 అసెంబ్లీ సీట్లు ఉన్న రాయలసీమలో వైసీపీకి అరడజన్ సీట్లు కంటే కూడా తక్కువ వచ్చాయి. దాంతో రాయలసీమలో వైసీపీ గాలి పూర్తిగా తగ్గిపోయిందని టీడీపీ భావిస్తోంది. దాంతో తమకు ప్రజలు ఇచ్చిన మద్దతుతో అడ్డాగా మార్చుకోవాలని..రాయలసీమలో పూర్తి స్థాయిలో పైచేయి సాధించాలని చూస్తోంది.జగన్ సొంత జిల్లా ఆ పార్టీకి కంచుకోట అయిన కడపలో పది అసెంబ్లీ సీట్లు ఉంటే కేవలం మూడు మాత్రమే వైసీపీకి గత ఎన్నికల్లో దక్కాయి. ప్రభుత్వం కూడా రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. ఇప్పుడు రాజకీయంగా కూడా సీమలో సైకిల్‌ను నిరంతరంగా పరుగులు పెట్టించాలని టీడీపీ చూస్తోంది. అందుకే రాయలసీమకు గుండెకాయ లాంటి కడపను ఈసారి మహానాడుకు ఎంచుకున్నామంటున్నారు తెలుగు తమ్ముళ్లు.రాయలసీమ నాలుగు జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా మ్యాజిక్ ఫిగర్ 88 సీట్లు. అందులో సగాని కంటే ఎక్కువ సీట్లు రాయలసీమ రీజియన్‌లోనే ఉన్నాయి. అందుకే వైసీపీని రాయలసీమలోనే కోలుకోలేని దెబ్బకొట్టాలని భావిస్తోందట టీడీపీ. అందుకోసం చంద్రబాబు చాణక్య వ్యూహాలనే అమలు చేస్తున్నారట.పక్కా వ్యూహంలో భాగంగానే తరచూ రాయలసీమ పర్యటనలు చేస్తున్నారట డిప్యూటీ సీఎం పవన్. ఈ మధ్యే కడప వెళ్ళి మరీ ఎంపీడీవో మీద జరిగిన దాడిని ఖండించి వచ్చారు. ఏకంగా రాయలసీమలోనే క్యాంప్ ఆఫీస్ పెడుతానంటూ ప్రకటించేశారు. రాయలసీమ మీ జాగీరు కాదు..గుండాగిరి చేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇచ్చారు పవన్. లేటెస్ట్‌గా కర్నూలు జిల్లాలో వెళ్లి రోజంతా అక్కడే ఉండి గ్రీన్ కో ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఇదంతా ఎందుకు అంటే వైసీపీని రాజకీయంగా నిలువరించడానికే నన్న చర్చ జరుగుతోంది. రాయలసీమలో కూటమిలో ఉన్న బీజేపీ, జనసేన బలానికి..టీడీపీ బలం తోడైతే మరోసారి సీమలో ఎదురు ఉండదని భావిస్తున్నారట. అందుకే వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్‌గా ఉన్న రాయలసీమలోనే టీడీపీ మహానాడు నిర్వహించాలని డిసైడ్ అయ్యారట.ఇలా పార్టీ పండుగకు కడపను ఎంచుకోవడం వెనుక రాజకీయ వ్యూహం ఉందన్న చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఫలితాలు కట్టబెట్టిన రాయలసీమ వాసులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ఫ్యూచర్‌లో కూడా ఆ ప్రాంత వాసులను తమకు అనుకూలంగా మల్చుకునే ప్లాన్‌లో భాగంగానే రాయలసీమలో మహానాడు నిర్వహించాలని డిసైడ్ అయ్యారట. జగన్ కంచుకోటలో..చంద్రబాబు రాజకీయ వ్యూహాలు ఎంత వరకు ఫలిస్తాయో చూడాలి మరి.

# మున్సిపల్ సిబ్బందికి క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. వెంకటరమణ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఐ ఎం ఏ అసోసియేషన్ సహకారంతో, మున్సిపల్ సిబ్బందికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా క్యాన్సర్ వ్యాధి యొక్క లక్షణాలు, తొలి దశలోనే గుర్తించినట్లయితే, చికిత్స తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్య మహిళా పథకంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించడం ప్రధానంగా మహిళల్లో వచ్చే 8 రకాల వ్యాధులు అవి క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోష లోపాలు, మూత్రణాల ఇన్ఫెక్షన్స్, రుతుస్రావ సమస్యలు, మెనూపాస్ నిర్వహణ, లైంగిక వ్యాధుల నిర్వహణ, శరీర బరువు నిర్వహణ మొదలగు వ్యాధులకు కి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ చహత్ బజ్ పాయ్, డీప్యూటీ. డి ఎం, హెచ్ ఓ డా. సుజాత, తదితరులు పాల్గొన్నారు.



## మమ్మల్ని అడిగేది ఎవ్వరు..

# అశ్వాపురంలో.. అక్రమ మద్యం దందా..

భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, ఫ్రిబవరి 04: అశ్వాపురం మండలంలో మద్యం సిండికేట్ నాది మద్యం సిండికేట్ ఆఫీసును బెల్ట్ షాపులను అంతా" భద్రం " గా చూసుకుంటా అంటున్న వ్యక్తి. అశ్వాపురం మండలంలో ప్రభుత్వ అనుమతులు పొందిన మద్యం షాపులకు సమయంతో పనిలేదు, అంతా వారి ఇష్టం? గత పది రోజుల నుంచి అశ్వాపురం మండలంలో బెల్ట్ షాపులపై జరుగుతున్న కార్యక్రమాలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదు? అందుకు కారణం ఏమిటి? దళిత సంఘాల నాయకులు టెంట్లు వేసిన, రిలే నిరాహార దీక్షలు చేసిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదు దళిత సంఘాలు అంటే చిన్న చూపా? లేదంటే బెల్ట్ షాపులకు పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారా అనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే.అశ్వాపురం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ ఆసుపత్రి ముందు దేవాలయం పక్కన ఒక ఇంటిని సిండికేట్ ఆఫీస్ గా చేసుకొని బల్క్ లో బెల్ట్ షాపులకు సమయం సందర్భం లేకుండా విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు. మద్యం షాపు యజమానులు బెల్టు షాపుల నిర్వాహకులతో చేతులు కలిపి వారికి సహకరిస్తున్నారు. ఒక్కో సీసాపై అదనంగా 20 రూపాయల చొప్పున తీసుకుని కావాల్సినవన్నీ అందిస్తున్నారు. బెల్టు షాపులవారు వాటిని గ్రామాలకు తీసుకెళ్లి.. ఆ రేటుపై అదనంగా మరో 30 నుంచి 40 రూపాయలు వసూలు చేసి మందుబాబులకు అమ్ముతున్నారు. మద్యం దుకాణాల్లో 160 రూపాయలు ఉండే బీరు సీసా.. బెల్టు షాపుల్లో 250 రూపాయలకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ఈ రేటు ఇంకా పెరుగుతుంది. ఈ మద్యం దందా పై తక్షణమే ఎక్సైజ్ అధికారులు స్పందించి కట్టడి చేయాలని పలు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

లాగా కావలసిన మద్యం ప్రత్యక్షమం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం ఉంది. ఏది ఏమైనా గ్రామాల్లో బిచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాహకంతో ప్రధానంగా యువత పెడదారిలో ప్రయాణిస్తోంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అభాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో మధ్య రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వలన యువత మత్తులో ఏం చేస్తుందో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది.**పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు..:** విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వేచిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది. ఎక్సైజ్ అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆటోలలో లక్షలు విలువ చేసే మద్యం స్టాకు తీసుకొని వచ్చే సెలవ దినాల్లో ఎలాంటి భక్తి భయం లేకుండా మద్యం విక్రయాలను సాగిస్తున్నారు. ఇదంతా సాగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహరించడం పట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



భద్రాచలం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య నివాసంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి లక్షల డప్పులు వేలాది గొంతులు కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు కట్టుబడి ఉందని, ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. మాదిగ మాదిగ ఉప కులాలు చేసిన న్యాయ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడి బొడ్డున జరిగే మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనను ప్రపంచం మొత్తం మాదిగల వైపు చూసే విధంగా చిర్రలు, చిటికెడు పుల్లలతో డప్పుల మోత మోగించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ రాజధానిలో ఎన్నడూ జరగని రీతిలో పెద్దలు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుకు మాదిగ, మాదిగ ఉపకులాలు ఎర్రటి ఎండలో గుండెమీద డప్పు పెట్టి కొట్టడానికి మాదిగలు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షులు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గొడేటి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రేమ్ సాయి, వరుణ్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ ఫస్ట్ నుంచి భారీగా పెరగనున్న భూములు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: తెలంగాణలో భూములు కొనాలనుకునే వారికి బిగ్ షాక్ తగలనుంది. మరికొన్ని రోజుల్లో భూముల విలువలు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తాజాగా పలు నివేదికల ఆధారంగా మార్కెట్ విలువల్లో భారీ వ్యత్యాసాలున్నట్లు గుర్తించిన సర్కార్.. పలు సవరణ ప్రతిపాదనలు రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. బహిరంగ మార్కెట్, రిజిస్ట్రేషన్ శాఖ పుస్తక విలువలకు చాలా తేడా ఉండటంతో భూములు, ఆస్తుల విలువలను హేతుబద్ధీకరించాలని నిర్ణయించినట్లు సమాచారం. భూముల విలువను 100 నుంచి 400 శాతం వరకు పెంచేందుకు ఇప్పటికే రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.ఇక ఏప్రిల్ 1 నుంచి కొత్త మార్కెట్ విలువలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందట. ప్రతి సంవత్సరం శాస్త్రీయ పద్ధతిలో భూముల విలువ పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారట. దీతో రాష్ట్రంలో 6ఏళ్ల తర్వాత భూముల విలువలు పెంచడానికి రంగం సిద్ధంచేయగా.. ఆయా ప్రాంతాలను బట్టి 15-30 శాతం ఫ్లాట్లు, స్థలాల విలువను 4 రెట్లు పెంచే అవకాశం ఉంది. అయితే భూముల వాల్యూ అమాంతం పెరిగితే రియల్‌ఎస్టేట్ రంగం నష్టపోయే అవకాశం కూడా ఉండటంతో శాస్త్రీయంగా పద్ధతిలో మదింపు చేసి, విలువ పెంచాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారట. ప్రస్తుతం చదరపు అడుగు ఫ్లాట్ ధర రిజిస్ట్రేషన్ నగరాల్లో రూ.3200 ఉంది. అయితే దీనిని 60 శాతానికి మించకుండా రూ.5120 వరకు మాత్రమే పెంచాలని యోచిస్తోంది. హైదరాబాద్ లోని కొండాపూర్, గచ్చిబౌలిలో రిజిస్ట్రేషన్ శాఖ విలువ గజానికి రూ.26700గా ఉండగా.. కమర్షియల్ స్థలానికి రూ.44900 ఉంది. బుద్వేల్‌లో ఎకరా రూ.20 కోట్లు వరకు పలకగా.. మహేశ్వరంలో గజం రూ.2100 ఉంది. ఇక కమర్షియల్ స్థలం రూ.10,200 ఉంది. నార్సింగ్‌లో రూ.23800, రాయదుర్గంలో రూ.44900, బుద్వేల్‌లో రూ.10200, మణికొండలో రూ.23900గా కేటాయించారు. మహేశ్వరం లాంటి చోట్ల రూ.2100 ఉన్న విలువను 400 శాతం పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. వ్యవసాయ భూములు, స్థలాలకు ప్రస్తుత విలువను సవరించి 200 శాతం పెంచనున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో గజం ధర రూ.1000 ఉంటే దాన్ని రూ.3 వేల వరకు పెంచాలనే ప్రతిపాదనలున్నట్లు సమాచారం. 2023-24 రిజిస్ట్రేషన్ శాఖకు 14,588 కోట్ల ఆదాయం వచ్చింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేల కోట్ల రాబడి వస్తుందని భావిస్తున్నారు. ఫ్లాట్ల నుంచి 35.1 శాతం అంటే రూ.5,115 కోట్లు సమకూరుతోంది. ప్లాట్ల నుంచి 22.8 అంటే రూ.3322 కోట్లు. ఇళ్ల రిజిస్ట్రేషన్ల ద్వారా 19.5 అంటే రూ.2838 కోట్లు. వ్యవసాయ భూములు 11.4 శాతం రూ.1668 కోట్లు, నాన్-రిజిస్టర్ 11.3 శాతం రూ.1645 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతోంది.

# బీసీలకు మరో మారు కాంగ్రెస్ మోసం..



### స్థానిక ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి
### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: కుల గణన పేరుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నదని మంథని మాజీ ఎమ్మెల్యే, బీసీ నేత పుట్ట మధుకర్ విమర్శించారు. బీసీల జనాభా సంఖ్యను తగ్గించి, ఓసీల జనాభాను పెంచి వంచించే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో లఘు చర్చకు నిర్ణయించడమే ఇందుకు నిదర్శనమన్నారు. బీసీల సమస్యను చర్చించేందుకు ఈ సర్కారుకు సమయం లేదా అని ప్రశ్నించారు. ఓట్ల పేరుతో బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుల గణనను చేపట్టిందని విమర్శించారు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఒలకబోస్తున్నది కపట ప్రేమ అని, కులగణన సర్వేతో అది మరోసారి తేటతెల్లం అయ్యిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో పోల్చి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో బీసీల సంఖ్య గణనీయంగా తగ్గడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్త కులగణన చేపట్టడం తో పాటు ఎవరివాటా ఎంతో వారి వాటా ప్రకారం వారికీ కేటాయిం పులు చెయ్యాలని చేస్తున్న డిమాండ్‌ను ముందుతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చెప్పిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుంటే బీసీ సంఘాలను సంఘటితం చేసి ప్రభుత్వం మెడలు వంచి తీరుతామన్నారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలు ఎస్సీలు మైనార్టీలు గట్టి గుణపాఠం చెప్పాలన్నారు.

# అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ, ఆధార్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ, ఆధార్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు. మంథని పట్టణంలో నిర్వహించబడుతున్న మీసేవ కేంద్రాలు, ఆధార్ కేంద్రాలు, ఇతర ఆన్లైన్ సర్వీసెస్ కేంద్రాలు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల నుండి నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొంటూ మంగళవారం మంథని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గిరి కి వినతి పత్రం అందించి ఫిర్యాదు చేశారు.



ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వ పథకం అయిన పీఎం విశ్వకర్మ యోజన, మైనారిటీ మహిళలకు ఉచితకుట్టు మిషన్ పథకం ఈశ్రం కార్డ్ లేబర్ కార్డు నమోదు, కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల నుండి అధిక మొత్తం వసూలు చేస్తున్నారని పీఎం విశ్వకర్మ పేరిట ఒక ఆన్లైన్ సెంటర్ ఏకంగా ఐదు వందల నుండి నుండి వెయ్యి రూపాయల వరకు కూడా వసూలు చేస్తుందని మరొక ఆన్లైన్ సెంటర్ ఏకంగా కార్మిక శాఖతో కుమ్మక్కై కార్మిక శాఖ నుండి వచ్చే రాయితీలపైన ఐదు వేలనుండి ముప్పై వేల రూపాయల వరకు నిర్బంధంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. మీసేవ, ఆధార్ కేంద్రాలు బ్రోకర్లకు అడ్డాగా మారిందని అంతేకాకుండా ఈ బ్రోకర్లే నేరుగా కార్యాలయాల్లో తిష్ట వేస్తున్నారని ఏకంగా ఓ కార్యాలయంలో బ్రోకర్లే ఆఫీస్ కార్యాలయం తాళం తీసి సాయంత్రం వరకు ఆఫీసులోనే కూర్చొని లబ్ధిదారుల నుండి బ్రోకర్లు అందిన కాడికి దోచుకుంటున్నారని దీనివలన పేద మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేకమైనదిగా భావించి పరిశీలించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలు ఇప్పించండి

### డి.ఎం.ఈ నాగేందర్ కుమార్ కు ఫిర్యాదు



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: హైదరాబాద్ లో డిఎమ్ఈ నాగేందర్ కుమార్ కలిసి వినతి పత్రాన్ని అందజేసిన కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి షానిటేషన్, పేసెంట్ కార్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులు గత నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని వాపోయారు అనంతరం టియుసిసి జాతీయ కమిటీ సభ్యులు, హాస్పిటల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ వైద్య అధికారులు, కాంట్రాక్టర్ నిరక్ష్యం వల్లనే కార్మికులకు సకాలంలో జీతాలు రావడం లేదనీ విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెడ్లకు రావాల్సిన బిల్లు కేవలం 332 బెడ్లకు మాత్రమే బిల్లులు రావడం వల్ల కార్మికుల జీతాలు ఇవ్వలేకపోతున్నామని అధికారులు, కాంట్రాక్టర్ చెప్తున్నారు. కానీ గత 6నెలలుగా సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యాహరిస్తున్నారని అన్నారు. సంక్రాంతి పండగకు కూడా కార్మికులు పస్తులు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి కిరాయి, కిరాణ సామాను, స్కూల్ ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత నెల రోజులగా ప్రభుత్వ వైద్యాధికారులతో, ఏజిల్ సంస్థ యజమాన్యంతో, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పెండింగ్ జీతాల గురించి మాట్లాడితే కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ 542 పడకల గదులకు బిల్లు రావాలి. కానీ 332 పడకలకు మాత్రమే బిల్లు వచ్చిందని సూపరింటెండెంట్ ఏజిల్ సంస్థ యజమాన్యం చెబుతుంది. 542 పడకల గదులకు బిల్లు వస్తేనే జీతాలు చెల్లిస్తామని ఏజిల్ సంస్థ యాజమాన్యం చెప్తున్నారు. ఈ విషయంలో గత ఐదు నెలల క్రితం కార్మికులందరు పెద్ద ఎత్తున సమ్మె చేశారు. అ సందర్భంలో డీఎంఈ వాణి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో జరిగిన చర్చలలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ వచ్చినట్లుగా చెప్పడం జరిగిందని ఇప్పటి వరకు ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి క్లియరెన్స్ తీసుకోలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే కార్మికుల జీతాలు ప్రతిసారి పెండింగ్ లో ఉంటున్నాయి. ప్రభుత్వ వైద్య అధికారులు, కాంట్రాక్టు యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని కార్మికులకు ప్రతి నెల 5 తేదీ లోపు కార్మికులకు జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, నాయకులు ఎస్. రాజు., ఏ. నరేష్, ఆర్. మల్లయ్య పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు సహాయం

భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి:04: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన కారం సీతారాములు 40 సంవత్సరాలు ప్రమాదవశాత్తు కరెంటు పోలు పైనుంచి పడి తీవ్ర గాయాలయ్యి మంచానికి పరిమితమై ఏ పని చేసుకోలేని పరిస్థితుల్లో వైద్య ఖర్చులకి ఇబ్బంది పడుతున్నారని తెలిసి స్పందించిన మణుగూరు పట్టణానికి చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ 15 వేలు నగదు,50 కేజీలు బియ్యం,నిత్యావసర సరుకులు సహాయంగా అందించారు ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ గూడూరు కృష్ణారెడ్డి సభ్యులు కొండా మురళీ,పునాటి పాపయ్య, వారా రామారావు పాల్గున్నారు






## 'సతీ లీలావతి' సినిమా లాంఛనంగా ప్రారంభం



ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో.. వైవిధ్యమైన ప్రాతలతోకథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోమన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'సతీ లీలావతి'. ఉదయం ఈ సినిమా పూజా కార్యక్రమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, చిత్ర సమర్పకులు జెమినీ కిరణ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి.ఆనంద ప్రసాద్, అన్నే రవి, డైరెక్టర్ తాతినేని సత్య తండ్రి, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ సహా పలువురు సినీ ఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత హరీష్ పెద్ది క్లాప్ కొట్టారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా,సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు తాతినేని సత్య "ఆహ్లాదాన్ని కలిగించే చక్కటి ఎంటర్‌టైనర్‌గా 'సతీ లీలావతి' రూపొందుతుంది. మనస్ఫూర్తిగా నవ్వుకునే రొమాంటిక్ డ్రామాగా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో సినిమా తెరకెక్కుతుంది. లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జోడీ ఫ్రెష్ లుక్‌తో మెప్పించనున్నారు. సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ఈరోజు నుంచే ప్రారంభిస్తున్నాం" అన్నారు. చిత్ర నిర్మాతలు నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి మాట్లాడుతూ "మా జర్నీలో మాకు సపోర్ట్ చేస్తున్న ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ అధినేత కిరణ్‌గారికి ధన్యవాదాలు. అలాగే మా టీమ్‌కు అభినందించటానికి విచ్చేసిన మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఇతర సినీ ప్రముఖులకు స్పెషల్ థాంక్స్. మా డైరెక్టర్ తాతినేని సత్యగారు స్క్రిప్ట్ చెప్పగానే నేటి తరం ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే సినిమా అనిపించింది.

## 14న కృష్ణ అండ్ హిజ్ లీలా





సిద్ధూ జొన్నలగడ్డ కథానాయకుడిగా నటించిన 'కృష్ణ అండ్ హిజ్ లీలా' ఈనెల 14న విడుదల కానుంది. కరోనా కారణంగా 2020లో ఆహా, నెట్‌ఫ్లిక్ ఓటీటీ వేదికగా విడుదలైన ఈ చిత్రం యువతను బాగా ఆకట్టుకుంది. క్షణం సినిమాను తెరకెక్కించిన దర్శకుడు రవికాంత్ పేరపు ఈ చిత్రాన్ని రూపొందించారు. సురేష్ ప్రొడక్షన్స్, వయకామ్ 18, సంజరురెడ్డి సంయుక్తంగా నిర్మించారు. శ్రద్ధా శ్రీనాథ్, సీరత్‌కపూర్, షాలినీ వందికట్టి కథానాయికలుగా నటించారు. అప్పట్లో ఈ సినిమా విడుదల సందర్భంగా కథానాయకుడు రానా దగ్గుపాటి ప్రమోషన్స్ చేశారు. థియేటర్లలో విడుదల సందర్భంగా మళ్లీ ఇప్పుడు మరోసారి ఆయనే ప్రమోట్ చేస్తున్నారు. తన సోషల్‌మీడియాలో ఒక ఫన్నీ వీడియోతో సినిమా విడుదల తేదీని సిద్ధూ ప్రకటించారు. ఈసారి 'ఇట్స్ కాంప్లికేటెడ్'ఎ పేరుతో ఈనెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## మరో ఎంటర్టైన్మెంట్ చిత్రంలో నాని






వివరాల్లోకి వెళ్ళగా మరో ఎంటర్‌టైనర్ కోసం శ్రీకాంత్ ఓదెల మరియు అనిరుధ్ రవిచందర్‌లతో ముంబై, ఫిబ్రవరి 2 SLV సినిమాస్ నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న మరో ఎంటర్‌టైనర్ "ది ప్యారడైజ్" తో అభిమానులను అలరించడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రకటనను తమ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, మేకర్స్ సినిమా టైటిల్‌తో కూడిన ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు."హైదరాబాద్ బీట్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తాయి. షూటింగ్ త్వరలో ప్రారంభమవుతుంది అని వారు క్యాప్షన్‌లో రాశారు.నాని X లో, "మనం హ్యాట్రిక్‌లోకి వచ్చాము, ఇది ఎపిక్ అవుతుంది. SLV సినిమాస్ బ్యానర్ కింద నిర్మించబడిన "ది ప్యారడైజ్"లో అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారు. ఈ చిత్రంలో నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, మరియు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ వంటి దక్షిణాది వినోద పరిశ్రమ నుండి ముగ్గురు అతిపెద్ద పేర్లను ఒకచోట చేర్చారు. 2023 బ్లాక్‌బస్టర్ "దసరా" తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని రెండవసారి కలిసి పనిచేస్తున్న చిత్రం "ది ప్యారడైజ్", ఇది చిత్రనిర్మాత తొలి ప్రాజెక్ట్ కూడా.ఈ ప్రాజెక్ట్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

## ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం'




వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించిన చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. ఫామిలీ & యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా సంక్రాంతికి కానుకగా జనవరి 14 తేదీన రిలీజ్ అయ్యింది. విడుదలకు ముందే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం, విడుదల తర్వాత కూడా అదే టాక్ రావడంతో సినిమాను చూసేందుకు సినీ లవర్స్ పోటీ పడుతున్నారు. మొదటినుండి కూడా వెంకీ సినిమాకు ఫ్యామిలీ ఆడియన్స్ ఎక్కువ అనే సంగతి తెలిసిందే. ఈ సినిమా కూడా పక్క ఫ్యామిలీ ఎంటర్టైనర్ కావడంతో ఫ్యామిలీఆడియన్స్ తో హౌస్ ఫుల్ అవుతుంది. దీంతో బాక్స్ ఆఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తుంది. ఇప్పటివరకు ఈ చిత్రానికిరూ.303 కోట్లువచ్చినట్లుమేకర్స్ ప్రకటించారు.రీజనల్ ఫిల్మ్ కేటగిరీలో ఈ చిత్రం ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్గా నిలిచిందని పోస్టర్ విడుదల చేశారు. వెంకీ కెరియర్ లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా సంక్రాంతికి వస్తున్నాం నిలిచింది.

## దుమ్మురేపుతున్న అనసూయ హాట్ కామెంట్స్



అనసూయ భరద్వాజ్ లేటెస్ట్ ఇంటర్వ్యూ అతిపెద్ద చర్చకు దారి తీసింది. శృంగారంతో పాటు పలు విషయాలపై ఆమె స్పందించిన తీరు మైండ్ బ్లాక్ చేసేలా ఉంది. ఆహారం వలె శృంగారం కూడా ఒక ప్రాథమిక అవసరం. ఒక కుర్రాడు తనకంటే వయసులో పెద్ద మహిళను కోరుకోవడంలో తప్పు లేదంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేసింది అనసూయ భరద్వాజ్.. యాటిట్యూడ్ కి బ్రాండ్ అంబాసిడర్. కుండబద్దలు కొట్టినట్లు ఆమె మాట తీరు ఉంటుంది. నీ కోసం నువ్వు బ్రతుకు.. సమాజం ఏమనుకుంటుందో.. డోంట్ కేర్ అనేది అనసూయ ఫిలాసఫీ. అనసూయపై సోషల్ మీడియాలో అత్యంత నెగిటివిటీ ఉంది. ఆమెను తరచుగా యాంటీ ఫ్యాన్స్ ట్రోల్ చేస్తుంటారు. అనసూయ తనదైన శైలిలో వారికి కౌంటర్స్ ఇస్తుంది. చెప్పాలంటే.. హేటర్స్, తాను ఏం చేయకూడదు అని కోరుకుంటారో.. అనసూయ అదే చేస్తుంది. అనసూయ తాజా ఇంటర్వ్యూ సంచలనంగా మారింది. కొన్ని క్రేజీ ప్రశ్నలకు అనసూయ మొహమాటం లేకుండా సమాధానం చెప్పింది. యూట్యూబర్ నిఖిల్ కమ్ యాంకర్ నిఖిల్ విజయేంద్రతో అనసూయ చిట్ చాట్ సెషన్ లో పాల్గొన్నారు. ఇంటర్వ్యూలో భాగంగా.. ఇటీవల జరిపిన ఓ సర్వే ప్రకారం 20-25 ఏళ్ల అబ్బాయిలు 35ఏళ్ల ఆంటీలను కోరుకుంటున్నారట. వారిపై క్రష్ పెంచుకుంటున్నారట? దీనిపై మీ అభిప్రాయం ఏమిటని అడగ్గా? అందులో తప్పేముందని అనసూయ అన్నారు. ఫుడ్, షెల్టర్, క్లాత్ ప్రాథమిక అవసరాలు. శృంగారం కూడా ప్రాథమిక అవసరమే అన్నారు. పరోక్షంగా ప్రతి ఒక్కరు తమ కోరికలను తీర్చుకోవాలని, ఈ విషయంలో వయసు అడ్డుకాదని చెప్పింది. ఇక తన డ్రెస్సింగ్ పై కామెంట్స్ చేసే వాళ్లకు మరోసారి గట్టిగా ఇచ్చిపడేసింది అనసూయ. నేను బికినీ వేసినా, బట్టలు విప్పి తిరిగినా అది నా ఇష్టం. మీరు మనుషులు కాదా? ఇద్దరు పిల్లల తల్లి బికినీ వేసిందని ఆలోచించే వాళ్ళను మీరు తప్పుబట్టాలి, అన్నారు.ఎవడో కోన్ కిస్కా గొట్టం గాడి కోసం మన ఇష్టాలు మార్చుకోవాలా.. అని నేరుగా చెప్పారు. అనసూయ హాట్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. నటిగా బిజీగా ఉన్న అనసూయ బుల్లితెరకు దూరమైన సంగతి తెలిసిందే. మరలా ఆమె టీవీ షోల మీద దృష్టి పెడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. గత ఏడాది క్రేజీ బాయ్స్ కిరాక్ గర్ల్స్ పేరుతో ఒక షో స్టార్ మా లో ప్రసారం కాగా.. అనసూయ జడ్జిగా వ్యవహరించింది. పుష్ప 2 మూవీలో అనసూయ నటించిన సంగతి తెలిసిందే.

## కీలక పత్రాలతో ఐటీ కార్యాలయానికి వెళ్లిన దిల్‌రాజ్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 04: టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు మంగళవారం ఉదయం ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల దిల్ రాజు నివాసంలో ఐటీ తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే. దాదాపు నాలుగు రోజుల పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. విచారణకు రావాలని ఐటీ అధికారులు నోటీసులు ఇవ్వడంతో వ్యక్తిగత విచారణకు హాజరయ్యారు దిల్ రాజు. డాక్యుమెంట్స్, బ్యాంకు వివరాలతో ఐటీ కార్యాలయానికి నిర్మాత విచారణకు వచ్చారు. వారం క్రితం దిల్ రాజు ఇంటితో పాటు అతని కార్యాలయం, వారి కుటుంబసభ్యుల నివాసాల్లో ఏకకాలంలో ఐటీ శాఖ సోదాలు చేశారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు వివరాలు, ఐదు సంవత్సరాల పాటు చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలతో విచారణకు హాజరుకావాలంటూ ఆదేశాలు ఇచ్చింది ఐటీ. ఈ నేపథ్యంలో కొన్ని పత్రాలతో పాటు ఆదాయపు చెల్లింపులపై పూర్తి స్థాయి పత్రాలతో దిల్‌రాజు విచారణకు హాజరయ్యారు. 2023 నుంచి 2025 వరకు సినీ నిర్మాణానికి సంబంధించిన పెట్టుబడులు, వచ్చిన ఆదాయాలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకురావాలంటూ ఐటీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఐటీకార్యాలయానికి వచ్చిన దిల్‌రాజు విచారణను ఎదుర్కొంటున్నారు. మరో రెండు గంటల్లో విచారణ ముగియనుంది. ఐటీ విచారణ ముగిసిన తర్వాత దిల్ రాజు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయనే ఆరోపణలు, అనుమానాలతో ఐటీ శాఖ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు సోదాలు జరిగాయి. సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపైనా దృష్టి పెట్టారు ఐటీ అధికారులు. గత రెండేళ్లుగా దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన ఆదాయానికి భారీ వ్యత్యాసాలు ఉండటం.. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు కూడా పెద్ద మొత్తంలో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.